కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 23 ఫిబ్రవరి 2025
సంపుటి: 14, సంచిక: 323 పేజీలు 9, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## పాఠశాల భవనంపై నుండి దూకి విద్యార్థి ఆత్మహత్య

ఉప్పల్‌లోని సాగర్ గ్రామర్ స్కూల్‌లో దారుణం
విద్యార్థి సంఘాలు కుటుంబ సభ్యుల ఆందోళన
పాఠశాలను సీజ్ చేసిన విద్యాశాఖ



2

## అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరు!




2

## కులగణనలో తప్పులుంటే... తల దించుకుంటాను

నూటికి నూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది
విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి
కాంగ్రెస్ బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ స్పష్టీకరణ



హైదరాబాద్, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్) బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ..మిగతా 2లో

## రేవంత్‌కు ప్రధాని ఫోన్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనపై ఆరా
కేంద్రం అండగా ఉంటుందని భరోసా
ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లోకి పనుల నిమిత్తం వెళ్లిన 52 మంది
టన్నెల్‌లో చిక్కుకుపోయిన 8 మంది
వెలికితీతకు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు



హైదరాబాద్ ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ ఫోన్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా వద్ద ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో జరిగిన ప్రమాదం విషయంలో సహాయ చర్యల గురించి ఆయన ఆరా తీశారు. ఉదయం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు జరుగుతున్న సమయంలో ఒక్క సారిగా పై కప్పు ..మిగతా 2లో



## మారిషస్ స్వాతంత్ర ఉత్సవాలకు అతిథిగా మోడీ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్): మారిషస్ స్వాతంత్ర వేడుకల్లో ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ ..మిగతా 2లో



2

## బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

# ఏం సాధించారని... రేవంత్‌తో చర్చించాలి

### కుల గణనతో బీసీల భవిష్యత్తును అంధకారం చేసిన కాంగ్రెస్



ముందు ఎన్నికల హామీలను అమలు చేయండి
ఆ తరువాత చర్చలకు బీజేపీ సిద్ధం
వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్
400 రోజులు గడుస్తున్నా అమలుకు నోచుకోని వాగ్దానాలు
బీసీలే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారు
కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

నిజామాబాద్ ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉ న్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడిరచారు. ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## అమరావతి పనులకు ముహూర్తం ఖరారు

మార్చి 15 నుంచి ప్రారంభం
30 వేల మంది కార్మికులతో శరవేగంగా నిర్మాణ పనులు

అమరావతి ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్): రాజధాని అమరావతి పనుల ప్రారంభానికి ప్రభుత్వం ముహూర్తం నిర్ణయించింది. ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతాయా అని ఎదురుచూస్తున్న వేళ కీలక సమాచారం వచ్చేసింది. మార్చి 15 నుంచి రాజధాని పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడిరచింది. ఏప్రిల్ మొదటి వారం నుంచి అమరావతిలో 30 వేల మంది కార్మికులు పనులు చేస్తారని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో టెండర్లు ఖరారు ఆలస్యం అయ్యింది. టెండర్లు పిలుచుకోవచ్చు కానీ ఖరారు చేయవద్దని ఈసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు దాదాపు 62 పనులకు సీఆర్డీఏ, ఏడీసీ ..మిగతా 2లో

## కుంభమేళాకు 60 కోట్ల మంది

పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు యూపీ సీఎం యోగి వెల్లడి

2




## నేటి గ్రూప్-2 పరీక్షలు యధాతథం

పరీక్షల రద్దు వదంతులపై పోలీసులకు ఫిర్యాదు
పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్పష్టీకరణ

అమరావతి ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 పరీక్షలు ఆదివారం 23వ తేదీ యథాతథంగా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఇటీవల ఈ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు వచ్చిన వార్తలపై ఏపీపీఎస్సీ క్లారిటీ ఇచ్చింది. కమిషన్ తెలిపిన ప్రకారం, ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉ న్నందున గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలను తీసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని కమిషన్ సూచించింది. గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షా కేంద్రాలు, సమయాలు, ఇతర వివరాలను అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో చూసుకోవాలని కమిషన్ తెలిపింది. ఏపీపీఎస్సీ తెలిపిన ప్రకారం ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున, ఈ సమయంలో గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం కష్టమని కమిషన్ పేర్కొంది. ఈ కోడ్ ప్రకారం ఎన్నికల ..మిగతా 2లో

## పాక్ జైలు నుంచి 22 మంది మత్స్యకారుల విడుదల

పాకిస్థాన్‌లో 266 మంది భారత ఖైదీలు
భారత జైళ్లలో 462 మంది పాకిస్థానీయులు

లాహోర్ ఫిబ్రవరి 22(నిఘా న్యూస్): పాకిస్థాన్ జైలు నుంచి 22 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. గతకొంత కాలంగా వీరు కరాచీ కారాగారంలో మగ్గు తున్నారు. వీరంతా అంతర్జాతీయ జలసంధిని దాటినం దుకు అరెస్ట్ అయ్యారు. వారి శిక్షాకాలం పూర్తికావడంతో కరాచీలోని మాలిర్ కారాగారం నుంచి శుక్రవారం బయటకువచ్చారు. ఆ మత్స్యకారుల్ని భారత్‌కు అప్పగించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు వెల్లడిం చాయి. ఈ క్రమంలో భారత జాలర్లకు ఈది ఫౌండేషన్ సహాయ సహకారాలు అందించింది. వారు కరాచీ నుంచి లాహోర్‌కు వెళ్లడానికి కావాల్సిన రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేసింది. అక్కడి నుంచి వారు భారత్‌కు రాను న్నారు. ఆ సంస్థ మత్స్యకారులకు ప్రయాణఖర్చులు, కొన్ని బహుమతులు, నగదు ..మిగతా 2లో







కన్న తండ్రిని చంపిన నిందితుడు సాయి కుమార్

## నడిరోడ్డుపై తండ్రిని చంపిన కొడుకు

కాప్రా ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్): పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం నేరస్థుడు ఆరెల్లి సాయి కుమార్ (25) తన తండ్రి ఆరెల్లి మొగిలి (45) ఇంటిలో తనను, తన కుటుంబ సభ్యులను ప్రతి రోజు మద్యం తాగి వచ్చి మానసికంగా,శారీరకంగా వేదిస్తునాడన్న కోపంతో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. శనివారం తన తండ్రి లాలాపేట నుండి ఈ సి ఐ యల్ బస్ స్టాప్ రాగా అతన్ని ..మిగతా 2లో

## శ్రీశైలం ఎడమగట్టు కాలువ... టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

సొరంగ పనులు చేపడుతుండగా కూలిన పైకప్పు
ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలు

నాగర్ కర్నూలు ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశ్కెలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలిపోయిన ..మిగతా 2లో





## కుంభమేళాకు 60 కోట్ల మంది

**పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు యూపీ సీఎం యోగి వెల్లడి**

**లక్నో ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతోన్న కుంభమేళాకు పెద్దఎత్తున భక్తులు పోటెత్తుతున్నారు. కుంభమేళా తుదిదశకు చేరుకోవడంతో రోజురోజుకు భక్తుల రాక పెరుగుతోంది. పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసేందుకు భారీగా తరలి వస్తున్నారు. ఈ క్రమంలో అయోధ్య, వారణాసిలను సందర్శించుకునేందుకు వెళ్లడంతో అక్కడా భక్తజన సందోహంగా మారింది. ఈ క్రమంలో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 22 మధ్య 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడిరచారు. మహాకుంభ్ శక్తిని యావత్ ప్రపంచం కీర్తిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన రాష్ట్ర సామర్థ్యం, అభివృద్ధిపై నమ్మకం లేనివారు కుంభమేళాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మహాశివరాత్రి లోపు 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ముందు అనుకు న్నామని. కానీ దానికి ముందే అంచనాలకు మించి ప్రజలు హాజరయ్యారని అన్నారు. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వరకు వస్తున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం మరో నాలుగు రోజుల్లో ముగియనుండడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. అలాగే యూపి ప్రభుత్వం ఎప్పటికప్పుడు భద్రతా చర్యలు తీసుకుంటోంది.



## మారిషస్ స్వాతంత్ర ఉత్సవాలకు అతిథిగా మోడీ

**మొదటి పేజీ తరువాయి...**

మేరకు ప్రధాని మోడీకి ఆహ్వానం అందింది. వచ్చే నెలలో జరిగే మారిషస్ 57వ స్వాతంత్య దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ గౌరవ అతిథిగా హాజరవుతారని మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గూలమ్ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలకు రాబోయే వేడుక సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రఖ్యాత ప్రపంచ అధినేతల్లో మోదీ ఒకరని.. బిజీ షెడ్యూల్‌లోనూ ఆయన తమ ఆహ్వానాన్ని అంగీకరించడం గౌరవంగా భావిస్తు న్నామని ఆయన వ్యాఖ్యానించారు. 1968 మార్చి 12న బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన మారిషస్‌కు స్వాతంత్య్రం దక్కింది. నాటినుంచి మారిషస్ ఏటా మార్చి 12ను నేషనల్ డేగా నిర్వహించుకుంటోంది. కాగా గతేడాది భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మారిషస్ జాతీయ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ మారిషస్ ఆమెకు గౌరవ డాక్టర్ ఆఫ్ సివిల్ లాను ప్రదానం చేసింది. ఇప్పుడు ప్రధాని మోడీ హాజరవుతారు. ఈ రెండు దేశాల మధ్య పటిష్ట బంధం ఉంది.

## పాఠశాల భవనంపై నుండి దూకి విద్యార్థి ఆత్మహత్య

**ఉప్పల్‌లోని సాగర్ గ్రామర్ స్కూల్‌లో దారుణం**

**విద్యార్థి సంఘాలు కుటుంబ సభ్యుల ఆందోళన**

**పాఠశాలను సీజ్ చేసిన విద్యాశాఖ**

**ఉప్పల్ ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ లో 8వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి స్కూల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం జరిగింది. విద్యార్థి బంధువులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ ద్వారక నగర్ కు చెందిన ధర్మారెడ్డి,సంగీత దంపతుల రెండవ కుమారుడు సంగారెడ్డి(13) ఉప్పల్ న్యూ భారత్ నగర్ లోని సాగర్ గ్రామర్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం క్లాస్ రూమ్ లో పి ఈ టి ఆంజనేయులు వచ్చి ఇష్టం ఉన్నట్టు మందలించి కొట్టడంతో మనస్థాపానికి గురై క్లాస్ టీచర్ కి వాష్ రూమ్ కి వెళ్లి వస్తానని చెప్పి సారీ మమ్మీ నేను చనిపోతున్నానంటూ బుక్కులో రాసి నాలుగు అంతస్తుల బిల్డింగ్ పైనుంచి దూకి సూసైడ్ చేసుకున్నాడు. వెంటనే స్కూల్ కరస్పాండెంట్ దగ్గర లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. వైద్యులు పరీక్షించి చనిపోయాడని నిర్ధారణ చేశారు.మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ కు తరలించారు.ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు స్కూలుకు చేరుకొని ఆందోళన దిగారు. స్కూల్ యజమాన్యం విద్యార్థులను ఇంటికి పంపించేశారు.విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు స్కూలు విద్యార్థులు ఆందోళనకు దిగారు.సమాచారం తెలవగానే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మల్కాజ్గిరి ఏసీపి చక్రపాణి నేతృత్వంలో సీఐ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు ఏబీవీపీ, ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ, టిఆర్ఎస్వి తదితర విద్యార్థి సంఘాలు స్కూల్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన దిగారు. మరోవైపు స్కూల్ లోనికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని వారించారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి రామారావు పరిస్థితిని సమీక్షించి స్కూల్ ను సీజ్ చేశారు. శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను పంపించేందుకు ప్రత్యేక పోలీస్ బలగాలను రప్పించి ఇళ్లకు పంపించారు. ఉపాధ్యాయులను వెళ్లకుండా ఒక దశలో బాధిత కుటుంబ సభ్యులు అడ్డుకోవడం పోలీసులు వారిని వారించడం కనిపించింది. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## శ్రీశైలం ఎడమగట్టు కాలువ...

# టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

**మొదటి పేజీ తరువాయి...**

ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమల పెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా, 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. టన్నెల్‌లో పైకప్పు కూలి కార్మికులు గాయడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, అధికారులు ఉన్నారు. ఈ ప్రమాదంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోపల చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావాలని గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ టన్నెల్‌లో నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు పనులు ప్రారంభమయ్యాయి. అయితే, ఎంతో త్వరగా ఈ ప్రమాదం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టన్నల్ బోర్ మెషిన్‌తో డ్రిల్లింగ్ జరుగుతుండగా, కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన క్షణాల్లో టన్నెల్ లోపల పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ శబ్దం రావడంతో సమీపంలోని కార్మికులు అప్రమత్తమై లోపలికి పరుగెత్తారు. అప్పటికే పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రభుత్వం టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇంజినీర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏడాదిలోపు పనులు ముగియాలన్న లక్ష్యంతో ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అయితే, ఇలాంటి తక్షణ ప్రాజెక్టులలో పనుల నాణ్యతను విస్మరించడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై వారు సమగ్ర విచారణ చేపట్టారు. పనుల్లో ఎక్కడ తప్పుదొర్లిందో అంచనా వేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత టన్నెల్ వద్ద పనిచేస్తున్న కార్మికుల్లో భయం నెలకొంది. బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు కూడా భద్రతా చర్యల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి మరిన్ని వివరాలు రావాల్సి ఉంది. ఈ ప్రమాదానికి నిజమైన కారణం ఏంటనే దానిపై త్వరలో స్పష్టత రానుంది.



## బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

**హైదరాబాద్ ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, బీసీలకు 42 రిజర్వేషన్ కల్పించే పక్రియ ఇప్పటికే ప్రారంభమైందని స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్లను చట్టబద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వచ్చే మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి, చట్టాన్ని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడిరచారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ఢల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 96.9 శాతంమంది పాల్గొన్నారని, కేవలం 3.1శాతం మంది మాత్రమే అందులో పాల్గొనలేదని వివరించారు. ఈ క్రమంలో, రెండో విడత కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ హక్కులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## నడిరోడ్డుపై తండ్రిని చంపిన కొడుకు

**మొదటి పేజీ తరువాయి...**

వెంబడించి, ఈసిఐల్ బస్ స్టాప్‌ముందు ఉన్న మెడ్ ప్లస్ వద్దకు రాగానే నేరస్థుడు తనతో తెచ్చుకున్న కత్తితో తన తండ్రిని విచక్షణా రహితంగా పలు మార్లు శరీరంలోని ఇతర బాగంలో పొడిచాడని తెలిపారు. వెంటనే అతన్ని ఈ సి ఐ యల్ లోని శ్రీకర, రాఘవేంద్ర హాస్పిటల్ లో చేర్పించగా, చికిత్స పొందుతూ చనిపోయినట్టు వైద్యులు తెలిపారని అన్నారు. మరణించిన వ్యక్తి పెద్దపల్లి ప్రాంతానికి చెందిన వారని, కుటుంబ పోషణ కోసం లాలా పేట వద్ద అద్దెకు ఉంటున్నారు. మృతుడి తమ్ముడు ఆరెల్లి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు క్రైమ్ నెం.167/2025 యూ/సెక్షన్ 103 బి ఎన్ ఎస్ ప్రకారం కేసు నమోదు చేసుకొని సీఐ భాస్కర్ రెడ్డి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## రేవంత్‌కు ప్రధాని ఫోన్

**మొదటి పేజీ తరువాయి...**

కుప్పకూలిపోయింది. దీంతో ఎనిమిది మంది కూలీలు లోపల ఇరుక్కు పోయారు. మొత్తం యాభై మంది వరకూ టన్నెల్ లోకి వెళ్లారు. అయితే నలభై రెండు మంది బయటకు వచ్చారు. మరో ఎనిమిది మంది లోపలే ఉండిపోయారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు సహా పలు బృందాలు వారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాయి. మొత్తంగా మూడు ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు నాగర్ కర్నూలుజిల్లాకు చేరుకున్నాయి. రేవంత్ కు ఫోన్ చేయక ముందే ప్రధాని మోదీ ఈ అంశంపై వివరాలు తెలుసుకున్నారు. సహాయ చర్యలపై కీలక ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా తాము తీసుకుంటున్న చర్యలను రేవంత్ రెడ్డి ప్రధానికి వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు కొంత కాలం క్రితం నిలిపోయాయి. వాటిని పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో నాలుగు రోజుల కిందటే పనులు ప్రారంభించారు. ఈ లోపే ఈ ప్రమాదం జరిగింది. ఆ కార్మికుల్ని సేఫ్‌గా బయటకు తీసుకు వచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.

# కులగణనలో తప్పులుంటే తల దించుకుంటాను

**మొదటి పేజీ తరువాయి...**

ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా విరీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని, ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్య్ర వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.%శ్రీ%. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే, అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు. సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చినా వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు. ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. పార్టీ నేతలకు ముఖ్యమంత్రి క్లాస్ పీకారు. నేను చేసేది చేసినా, ఇక వీరీ ఇష్టం అని నేతలకు సూచించారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి సర్వే, కర్ర పట్టుకుని కాపాడుకుంటారో లేదో వీరీ ఇష్టం అని అన్నారు. సర్వే చేసినా నన్ను తిడుతున్నారు. సర్వేలో కూడా పాల్గొనని వాళ్ళను మంచోడు అంటున్నారని తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ ఇంటి ముందు డప్పు కొట్టండి.బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీసీల కోసం సర్వే చేసిన అని తనకు గర్వంగా ఉందని తెలిపారు. తాను తల ఎత్తుకుని తిరిగే పని చేశానన్నారు. సర్వే బలహీన వర్గాల భావోద్వేగం. వీరీరు కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.కానీ కుల గణన విషయంలో మాత్రం తనకు సహకరించండని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# నేటి గ్రూప్-2 పరీక్షలు యథాతథం

**మొదటి పేజీ తరువాయి...**

సమయంలో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పరీక్షలు వాయిదా వేయడం వంటి చర్యలు తీసుకోవడం నిషిద్ధం. అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయడం సాధ్యం కాదని కమిషన్ స్పష్టం చేసింది. ఈ ప్రకటనపై గ్రూప్ 2 అభ్యర్థులు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. ఈ ఎగ్జామ్ కోసం ప్రిపేర్ అయిన అభ్యర్థులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తుండగా, సరిగా ప్రిపేర్ కానీ వారు మాత్రం నిరాశపడుతున్నారు. గ్రూప్ 2 పరీక్షలు ఏపీ వ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో నిర్వహించబడనున్నాయి. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో ఉన్న సమాచారం ఆధారంగా తమ పరీక్షా కేంద్రాలను చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సమయానికి చేరుకోవాలని, అవసరమైన పత్రాలను కూడా తీసుకురావాలని కమిషన్ ఈ సందర్భంగా సూచించింది. ఏపీపీఎస్సీ అభ్యర్థుల పరీక్షకు సంబంధించిన సమాచారాన్ని తమ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులకు ఎలాంటి సందేహాల్కెనా ఉంటే, వారు కమిషన్ అధికారిక నంబర్ లేదా ఇమెయిల్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపింది. ఈ నేపథ్యంలో రేపు జరిగే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షల కోసం అభ్యర్థులు తమ సన్నాహాలను పూర్తి చేసుకోవాలని కమిషన్ సూచనలు జారీ చేసింది. పరీక్షకు హాజరయ్యే సమయంలో నిబంధనలను పాటించాలని సూచించింది. మరోవైపు ఏపీపీఎస్సీ ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసింది.



## అమరావతి పనులకు ముమూర్తం ఖరారు

**మొదటి పేజీ తరువాయి...**

టెండర్లను పిలిచింది. సుమారు 40 వేల కోట్ల విలువైన పనులకు టెండర్ల పక్రియ కొనసాగుతోంది. మరో 11 పనులకు త్వరలో టెండర్లు పిలువ నున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రాధాన్య ప్రాజెక్టు తీసుకుంది. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ స్వయంగా అమరావతి ప్రాంతాల్లో పర్యటించి అక్కడ నిలిచిపోయిన పనులను పరిశీలించారు. తరువాత చెన్నై ఐఐటీ, హైదరాబాద్ ఐఐటీలకు చెందిన నిపుణుల బృందం అమరావతి ప్రాంతాన్ని సందర్శించారు. అమరావతిలో సెక్రటేరియెట్, అసెంబ్లీ వంటి ఐకానిక్ భవనాల పటిష్టతపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. ఇక్కడ నిర్మాణాలకు ఎలాంటి ఢోకా లేదంటూ ఐఐటీ బృందం నివేదిక ఇచ్చింది. లాగే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్, ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు పటిష్టంగా ఉన్నాయని రిపోర్ట్ ఇచ్చారు. దాదాపు 40 వేల కోట్లకు సంబంధించి 62 పనులపై మార్చి 15 నుంచే శ్రీకారం చుట్టనున్నారు. మిగిలిన 11 పనులకు త్వరలో టెడర్లను పూర్తి చేసి రెండున్నరేళ్లలో అమరావతి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే అమరావతిలో పేరుకు పోయిన జంగిల్ క్లియరెన్స్‌ను పూర్తిస్థాయిలో తొలగించేశారు. దీంతో నిర్మాణాలకు ఎలాంటి ఆటంకం లేకుండా శరవేగంగా పనులు ముందుకు సాగుతాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

## అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరు..!

**అమరావతి ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని వైకాపా అధినేత జగన్ నిర్ణయించినట్టు సమాచారం. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సోమవారం గవర్నర్ ప్రసంగానికి హాజరుకానున్నారు. మంగళవారం నుంచి శాసనసభకు హాజరుపై జగన్ ఇంకా నిర్ణయానికి రాలేదని సమాచారం. శాసనసభకు, బ్జడెట్ సమావేశాలకు రావడంపై పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. ఈనెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. 24న ఉదయం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 28న 2025-26 ఆర్థిక సంవత్సరానికి బ్జడెట్ ప్రవేశపెట్టే అవకాశముంది. 15 పనిదినాలు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ తర్వాత సభ ఎన్ని రోజులు జరపాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు.

## పాక్ జైలు నుంచి 22 మంది మత్స్యకారుల విడుదల

**మొదటి పేజీ తరువాయి...**

అందించింది. ఈ సందర్భంగా భారత్-పాక్ ప్రభుత్వాలకు ఈది ఫౌండేషన్ ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. ఎలాంటి దురుద్దేశం లేకుండా పొరపాటున అంతర్జాతీయ జలాల సరిహద్దులు దాటుతున్న వారిపై దయతో వ్యవహరించాలని అభ్యర్థించారు. వాఘా సరిహద్దు ద్వారా పాక్ అధికారులు ఈ జాలర్లను భారత్‌కు అప్పగిస్తారు. అన్ని పక్రియలు పూర్తిచేసిన తర్వాత మన అధికారులు వారిని స్వస్థలాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తారు. మత్స్యకారులు సరిహద్దులను సరిగా గుర్తించక పోవడంతో ఇరువైపులా ఈ అరెస్టులు జరుగుతున్నాయి. ఇదిలాఉంటే, జనవరి 1న ఇరుదేశాల ఖైదీల జాబితా మార్పిడి జరిగింది. పాకిస్థాన్‌లో 266 మంది భారత ఖైదీలు ఉన్నారు. భారత జైళ్లలో మొత్తం 462 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు మన దేశ జాబితా పేర్కొంది. ఈ సందర్భంగా ఇరు దేశాలు ఈ విషయంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

# నూనె గింజలు ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదుగుదాం

● గోదాముల భవన నిర్మాణాలకు శంకుస్థాపన ● వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల





**పెబ్బేరు, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** భారత దేశానికి నూనె గింజలు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అకాంక్షించారు.శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వనపర్తి జిల్లాలో పర్యటించారు.వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం,వెల్టూరు మోజెర్ల గ్రామాలలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి, రూ. 8.38 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల వ్యవసాయ గోదాముల నిర్మాణ పనులకు,కొత్తకోట మండలం సంకిరెడ్డి పల్లి శివారులో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ఆయిల్ ఫామ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి,స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సంకిరెడ్డి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాతోడుతూ రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ లను వినియోగించుకొని ఆయిల్ ఫామ్ సాగులో వనపర్తి జిల్లా నెంబర్ వన్ గా నిలిచేలా రైతులు ఆయిల్ ఫామ్ తోటలను ఎక్కువ మొత్తంలో సాగు చేయాలని సూచించారు.వ్యవసాయదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా నిలబడుతుందని భరోసా కల్పించారు.పాలమూరు నల్లమల బిడ్డ రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టం.సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం రేయింబవళ్లు కష్టపడుతున్నారని చెప్పారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయం సాగునీటి రంగాలని బలోపేతం చేసేందుకు పేద బడుగు బలహీన కర్షక వర్గాల ప్రజలను అభ్యున్నతి చేసేందుకు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పరితపిస్తున్నారని అన్నారు.మునుపెన్నడూ లేని విధంగా మాట ఇచ్చి మొదటి సంవత్సరంలోనే 40 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ రైతు భరోసా రైతు బీమా పథకాల ద్వారా రైతుల జేబుల్లో డబ్బులు జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పునరుద్ఘాటించారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రక్షించుకొని సంరక్షించుకుంటూ అభివృద్ధిని కొనసాగించుకుని బాధ్యత ప్రతి కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధుల ప్రజలపై ఉందన్నారు.సంకిరెడ్డిపల్లి గ్రామ శివారులోని తండావాసులకు ఆయిల్ ఫామ్ లో అధిక ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తండావాసులకు ఇబ్బంది కలిగేలా ప్రభుత్వం ప్రవర్తించదని వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయిల్ ఫామ్ కంపెనీని నిర్మిస్తామని అన్నారు.పెబ్బేరు పట్టణంలో మార్కెట్ యార్డులో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.గోపాల్ పేట మండలం బుద్ధారం గండి దగ్గర (పొల్కే పహాడ్ గ్రామ శివారు)లో నిర్మించనున్న గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాలకు సంబంధించిన నూతన మార్కెట్ యార్డ్ ఏర్పాటు నిర్మాణాలకు,ఖిల్లా ఘనపురం మండలంలో నిర్మించనున్న పెద్దమందడి, ఖిల్లా ఘనపురం మండలాలకు సంబంధించి నూతన మార్కెట్ ఏర్పాటు నిర్మాణాలకు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో విత్తన అభివృద్ధి డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష,వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఎస్పీ రావుల గిరిధర్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఆయా మండలాల మార్కెట్ యార్డ్ చైర్మన్లు పల్లెపాగు ప్రశాంత్,ప్రమోదిని రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,సీడీసీ చైర్మన్ గొల్ల బాబు, అమరేందర్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు బోయెజ్ కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కోదండరామిరెడ్డి పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగాపురం రాంచంద్రారెడ్డి, సురేందర్ గౌడ్,వెంకటేష్ సాగర్,గంధం రంజిత్ కుమార్, వెంకటరమణ,కారుపాకుల వెంకట్రాములు,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్లు రామకోటి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- చెక్కుల పంపిణీలో బిఆర్ఎస్, బిజెపి కార్పొరేటర్ల హాజరు
- చెక్కులతోపాటు లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే



**ఉప్పల్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాధి, ముభారాక్ చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్లతో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత, నాచారం కార్పొరేటర్ శాంతి, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ఉప్పల్ మండల కార్యాలయం సిబ్బంది, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి అధికారులతో ఎమ్మెల్యే కాలేరు సమీక్ష



**అంబర్‌పేట, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ క్యాంప్ కార్యాలయంలో శనివారం జలమండలి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులు,పెండింగ్ పనులు,వాటి పురోగతిపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. నియోజకవర్గంలో నూతనంగా చేపట్టాల్సిన పనులకు సంబంధించినప్రతిపాదనలను వెంటనే తయారు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

## మార్చ్1,2 తేదీల్లో... ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్




**కాప్రా, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా ఈసీఐఎల్ లోని లయన్స్ క్లబ్ హాల్ లో మార్చి ఒకటి,రెండు తేదీలలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరగను న్నాయి. ఈ సమావేశాలకు సంబంధించిన గోడ పత్రికను కరీంనగర్ కలెక్టరేట్ వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్, కౌన్సిల్ సభ్యులు భోనగిరి మహేందర్ లు సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన విధానాలపై ఈ సమావేశాల్లో చర్చిస్తున్నట్లు, ఆ చర్చల ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికలను పాలకులకు పోరాటాల ద్వారా తెలియపర్చనున్నట్లు వారు అన్నారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యపై యువతకు ఉపాధి అవకాశాలపై, ఖాళీగా ఉన్న ఉద్యోగుల భర్తీకై చర్చించడం జరుగుతుందన్నారు. రెండు రోజుల పాటు జరిగే రాష్ట్ర సమితి సమావేశాల్లో మొదటి రోజు "సాంకేతికత, అభివృద్ధి, నిరుద్యోగ సమస్య" అనే అంశంపై సెమినార్ ను నిర్వహిస్తున్నట్లు, రెండవ రోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి కార్యవర్గ సభ్యులు హాజరు కానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చెంచల మురళి, నాయకులు వెంకటేష్, రాజు, అరవింద్,లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో బ్లాక్ చైన్ టెక్నాలజీ పై వర్క్‌షాప్




**ఉప్పల్, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాలు సంయుక్తంగా "బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, వెబ్ 3.0" అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.కె. విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, కామర్స్ సహ ఆచార్యులు డా. సత్యనారాయణ మరియు కమప్యూటర్ సైన్స్ సహాయాచార్యులు డా.ఎస్. యమున కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంకి బ్లాక్ చెయిన్ కన్సల్టెంట్ మధుబాబు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. మొదటి సెషన్‌లో బ్లాక్ చెయిన్ టెక్నాలజీ పనితీరుని వివరించి, లక్షణాలు, ప్రయోజనాలు, వివిధ రంగాలలో వాని అనువర్తనాలను వివరంగా తెలిపారు. బ్యాంకింగ్, ఆరోగ్య, సైబర్ సాంకేతిక భద్రత, రిజిస్ట్రేషన్లు, బీమా రంగాలలో విస్తృతమౌతున్న వీటి వినియోగాన్ని వివరించారు. మధ్యాహ్నం జరిగిన రెండవ సెషన్ లో వివిధ దశలుగా అభివృద్ధి చెందిన వెబ్ సాంకేతికతని (వెబ్ 3.0), వివిధ రకాల క్రిప్టోకరెన్సీ ల లక్షణాలు, ఉపయోగాలు, జాగ్రత్తలు వంటి అంశాలను కూలంకషంగా వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, అధ్యాపకులు డా.వి.చంద్రకళ, డా.జి.తిరుపతయ్య, పాండురంగం, డా.ఎన్ రాజశ్రీ, జె.విశ్వనాథ్ కుమార్,పి.విజయ్ కుమార్, డా.ఆర్.చంద్రసాగర్, పి.వెంకటేశ్వర్లు, మమత తదితరులు హాజరయ్యారు.

## టిడిపి ఎంపీని సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు

ప్రజల ఆశలను వమ్ము చేయకుండా కలిసికట్టుగా పనిచేద్దాం అని పిలుపు




**నంద్యాల, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా అభివృద్ధికి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసి కట్టుగా పనిచేద్దాం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రం ఎంపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాల్వాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ శబరి మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో ఆశ లు పెట్టుకున్నారని వారి ఆశలు వమ్ము చేయకుండా , సమస్యలు పరిష్కరించేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు ఉమ్మడి ప్రణాళికతో ముందుకు సాగుదాం అన్నారు. ప్రతి పథకం అమలు, నామినేటెడ్ పదవుల్లో బీజేపీ, జనసేన కు ఐదు శాతం అమలు చేయాల్సిందేనని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఉమ్మడి పార్టీ సమావేశాలు కూడా నిర్వహించడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. భవిష్యత్ ప్రణాళికతో ప్రజలకు మేలు చేసేందుకు ముందుకు నడుద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో బనగానపల్లె బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బివి సుబ్బారెడ్డి, నంద్యాల మూడవ పట్టణ బీజేపీ అధ్యక్షులు లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఊట కాల్వ సమస్య పరిష్కరించాలని ఎంపీకి వినతి

రైతులను కష్టపెడితే ఊరుకునేది లేదన్న శబరి



**నంద్యాల, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్)** నంద్యాల జిల్లాలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ మండలం బత్తులూరు, బృందావనం, విజయనగరం గ్రామాల్లోని ఊట కాల్వ శిదిలావస్థకు చేరుకోవడంతో మా గ్రామాలకు కేసి కెనాల్ ద్వారా ఆయకట్టుకు సాగునీరు, తాగు నీరు అందడం లేదని ఫిర్యాదు చేశారు. ఊట కాల్వ సమస్యకు పరిష్కారం చూపించాలని ఆయా గ్రామాల రైతులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రం ద్వారా శనివారం నంద్యాల ఎంపీ కార్యాలయంలో మొరపెట్టుకున్నారు. రైతుల సమస్యలు విన్న వెంటనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందించి కేసి కెనాల్ ఈ ఈ ప్రతాప్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ బత్తులూరు, బృందావనం, విజయనగరం గ్రామాల ప్రజలను ఇబ్బంది పెట్టే, నష్టం కలిగించే ఊట కాల్వ సమస్యను వెంటనే పరిష్కరించాలని, 15 రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపకుంటే తాను ఊట కాల్వ వద్దకు వెళ్లుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేసి కెనాల్ ఈ ఈ కి స్పష్టం చేశారు. రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని ఎంపీ ఆదేశించారు. ఎంపీ శబరికి వినతి పత్రం అందించిన బత్తులూరు గ్రామ పెద్దలు కె. చిన్న వెంకటసుబ్బారెడ్డి, పార్థసారథిరెడ్డి, ఇరిగెల మహేశ్వరరెడ్డి, బి. నాగశేషు తదితరులు ఉన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి





**చంద్రగిరి, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజక వర్గం పాకాల మండలం లోని మొగరాల, రమణయ్యగారి పల్లి, తోట తిమ్మయ్యగారి పల్లి పంచాయతీల లోని మహిళలతో ముఖా ముఖి కార్యక్రమం టిడిపి మహిళా నేత పులివర్తి సుధారెడ్డి శనివారం నిర్వహించారు. టిడిపి మహిళ మండల అధ్యక్షురాలు చాముండేశ్వరి మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి,ఎంపీటీసీ రాజ్యలక్ష్మి,అరుణ,మీనా పాల్గొన్నారు. మహిళా నేత పులివర్తి సుధా రెడ్డికి ఘన స్వాగతం పలికిన కూటమి నేతలు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ మహిళలు మహిళల పొదుపు సంఘాలతో వారు ఏ విధంగా ఆర్థికంగా ఎదగవచ్చునో తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.చంద్రగిరి ఎమ్మెల్యే సొంత మండలం పాకాల మండలంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. యుద్ధ ప్రాతిపదికన పరిష్కారమయ్యే సమస్యలను ఎమ్మెల్యే పులివర్తి నాని, అధికారులు దృష్టికి తీసుకెళ్తానని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు, తలారి బాల శంకర్,టిడిపి నేతలు ధనంజయ నాయుడు, మురళి నాయుడు,చిన్న నాయుడు,ఆనంద నాయుడు,మధు నాయుడు, చెన్నకేశవ నాయుడు, గిరి, ఉమేష్,షాజన్ బాజా, ఖాదరవల్లి, లతీఫ్, స్థానిక టిడిపి నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 11న సీపీఐ శత జయంతి ఉత్సవాలు




**మహేశ్వరం, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలని సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా సిపిఐ పార్టీ పనిచేస్తుందని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తుక్కుగూడలో మార్చి 11న నిర్వహించే జిల్లా స్థాయి సెమినార్ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలియజేయడానికి తుక్కుగూడ పట్టణంలో లక్ష్మీ గార్డెన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కమిటీ సభ్యులు పానగంటి పర్వతాలు మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి బి.దత్తు నాయక్ లు విలేకరుల సమావేశంలో మాట్లాడడం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ పట్టణంలో నిర్వహించబోయే సెమినార్ లో, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు , ప్రొఫెసర్ హర గోపాల్, పాశం యాదగిరి హాజరవుతారని తెలియజేశారు. సిపిఐ పార్టీ ప్రజల తరపున భూ పోరాటాలు చేస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 60 శాతం రుణమాఫీ చేయడంలో వైఫల్యం చెందిందని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు సరిగా అమలు చేయడం లేదన్నారు. ఇటీవల బిజెపి పార్టీ ప్రవేశపెట్టిన బడ్జెట్ ధనవంతులకు అనుకూలంగా ఉందన్నారు. జీఎస్టి రూపంలో పరోక్షంగా పేద ప్రజల పాలిట శాపం అయింది అన్నారు. సిపిఐ పార్టీ అధికారంలో లేకపోయినా నిరంతరం ప్రజల పక్షాన ఉండి పోరాడతామన్నారు. మార్చి 11న జరగబోయే సెమినార్ ను ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కందుకూరు మండల కార్యదర్శి కే. రాజు ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేంద్ర గౌడ్, బ్రహ్మచారి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



**ఉప్పల్, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చిలుకా నగర్, న్యూ రామ్ నగర్ ప్రాంతానికి సంబంధించిన ఆరాధ్య అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ పార్టీ చిలుకా నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద, ఎల్ ఓ సి ద్వారా లక్షా 50 వేలు మంజూరు చేయించి, శనివారం ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి అర్హులైన వారందరికీ ముఖ్యమంత్రి నాయకత్వంలో నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తెల్కల మోహన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజయ్ భాస్కర్ గంగ పుత్ర ,రాఘవేందర్ గుప్తా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నల్లపోచమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్లు



**హబ్సిగూడ, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** రామ్ రెడ్డి నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన, రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి అందరిని చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన, బండారు శ్రీవాణిని నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

## రంజాన్‌కు మౌలిక వసతులు కల్పించండి

మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్‌కు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అఫ్జల్



**పహాడీషరీఫ్, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** రాబోయే రంజాన్ పండగకి జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు కల్పించాలని జల్పల్లి మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అఫ్జల్ అన్నారు. షేక్ అఫ్జల్ ఉపాధ్యక్షుడు హుస్సేన్ తో కలిసి మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ అఫ్జల్ మాట్లాడుతూ పండగకి కాలనీ, బస్తీల్లో స్ట్రీట్ లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు, మురుగు నీరు రహదారిపై పారకుండా ఎప్పటికప్పుడు మ్యాన్ హోళ్లను శుభ్రం చేయించాల న్నారు. మసీదుల వద్ద క్లీన్ చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రంజాన్ పండుగ పూర్తయ్యే వరకు ప్రత్యేకంగా పారిశుధ్య పనులు చేపట్టాలని కోరారు. కమిషనర్ స్పందించి రంజాన్ పండగకు ప్రత్యేకంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తామన్నారు.



## పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

### మున్సిపల్ రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే సబితా రెడ్డి సమీక్ష

**మహేశ్వరం, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ వాణి రెడ్డి, మేనేజర్ పర్వతాలు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. జరుగుతున్న పనులన్నీ కూడా సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ముఖ్యంగా రాబోయేది వేసవికాలం అని మున్సిపాలిటీలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. ఏడు కోట్ల వ్యయంతో సుమారు 115 వివిధ పెండింగ్ అభివృద్ధి పనులపై దృష్టి సారించి త్వరగా పనులు పూర్తి చేయించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా జడ్పీ సమావేశం




**చంద్రగిరి, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి జిల్లా జడ్పీ సమావేశంలో శనివారం పాల్గొన్నారు. ఈ ఆమె మాట్లాడుతూ పాకాల మండలంలోని పలు సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నాడు-నేడు పథకం పనుల గురించి ప్రస్తావించారు. వారు సానుకూలంగా స్పందించి తగిన నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. 2020 సంవత్సరంలో పాకాల జడ్పీ హైస్కూల్ తరగతుల నిర్మాణం కోసం ఒక కోటి నలభై లక్షల రూపాయలు మంజూరయ్యాయని, వాటి నిర్మాణం పూర్తిస్థాయిలో జరగలేదని, తరగతి గదులు, టాయిలెట్లు నిర్మాణాలను చేపట్టాలని జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## ఉప్పల్ లో ఫుట్ పాత్ కబ్జాల తొలగింపు



**ఉప్పల్, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** ఉప్పల్ లోని మండే మార్కెట్ ప్రధాన రహదారి ఫుట్ పాత్ వద్ద ఆక్రమంగా నిర్మించిన నిర్మాణాలను జిహెచ్ఎంసి అధికారులు తొలగించారు. పోలీస్ బందోబస్తు నడుమ ఫుట్ పాత్ లపై ఆక్రమణలను మండే మార్కెట్ లోని ఎఫ్ బి బేకరీ నుండి పిస్తా హౌస్ వరకు రోడ్డు ఇరువైపులా శనివారం తొలగించారు. ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు పర్యవేక్షణలో టౌన్ ప్లానింగ్ ఏసిపి విజయ శ్రీ, టిపిఎస్ సురేష్ సిబ్బంది పాల్గొని ఆక్రమణలు తొలగించారు. ఈ సందర్భంగా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఫుట్ పాత్ ఆక్రమణలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఫుట్ పాత్ ఆక్రమణలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఫుట్ పాత్ లను ఆక్రమించడం వల్ల ట్రాఫిక్ కు ఇబ్బంది కలుగుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఫుట్ పాత్ తొలగింపుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మాధవరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణి చేసిన ఎంపీ



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన తాతిరెడ్డి శివలక్ష్మమ్మ అను భాధితురాలుకు శనివారం నంద్యాల ఎంపీ కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 98,0395 వేల చెక్కును భాధితురాలికి అందించారు. పేద రోగులకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసా ఇస్తుందని, సీఎం చంద్రబాబు సీఎం రిలీఫ్ ఫండ్ వెంటనే మంజూరు చేస్తూ భాధితులకు అండగా నిలుస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## మద్దూరులో ముగ్గురు వ్యక్తుల అదృశ్యం







**మద్దూర్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని ముగ్గురు వ్యక్తులు అదృశ్యం ఐన సంఘటన జరిగింది. ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాలిలా ప్రకారం మండలం లోని పిల్లిగుండు తండాకు చెందిన చిట్టీ భాయి(28) భర్త రవి నాయక్ తో ఈ నెల 20 న గొడవ పడింది. అదే రోజు నుంచి కనబడ కుండా పోయింది. బంధువులు, చుట్టు పక్కల వెతికినా ఆచూకీ దొరకలేదు. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నట్టు ఆమె తండ్రి విస్లావత్ లక్ష్మణ్ నాయక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మరొక వ్యక్తి మండలం లోని రేనివట్ల గ్రామానికి చెందిన సిరిగాని రాములు(50) కు మతి స్థిమితం సరిగ్గా లేదు. ఈ నెల 20 న తెల్లవారు జామున లేచి గట్టిగా అరుస్తూ పరుగెత్తాడని రోజూ మాదిరిగా ఊర్లోనే ఉంటాడనుకున్న కుటుంభ సభ్యులు రాత్రి ఇంటికి రాక పోవడంతో అంతా వెతికారు. ఐదుగురు పిల్లలు ఉన్నట్టు భార్య సిరిగాని నరసమ్మ ఫిర్యాదు చేసింది. అలాగే కొత్తపల్లి మండలంలోని నిడ్జింత గ్రామానికి చెందిన హజ్జూ మియా (48) కు గత 4 సంవత్సరాల నుంచి మతి స్థిమితం బాగా లేదు . ఈ నెల 20 నుంచి కనబడటం లేదని అంతా వెతికారు. ఆచూకి లభించక పోవడంతో ఆయన కొడుకు షేక్ మహబూబ్ పాషా పీఎస్ లో ఫిర్యాదు చేశాడు. వీరి ముగ్గురిపై ఫిర్యాదులతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై తెలిపారు.

# జైస్వాల్ గార్డెన్ అసోసియేషన్ ఎన్నికలకు రంగం సిద్ధం

### ఈ నెల 27వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం, మార్చి 16 పోలింగ్




**అంబర్‌పేట, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్)** గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలను మార్చి 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిటి తెలిపింది. ఈ మేరకు కమిటి కన్వీనర్ జి. వినోద్ కుమార్, సభ్యులు ఎ.రామాగౌడ్, హెచ్.బి. వల్లభ్, ఎ. లక్ష్మీపతి, ఎ. రాజమల్లు తదితరులు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివరాలను శనివారం వెల్లడించారు. జైస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తో పాటు కాలనీలో గల మైసమ్మ ఆలయ కమిటికి కూడా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, ఉప కార్యదర్శి, కోశాధికారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ముగ్గురు సభ్యులు, ఆలయ కమిటీకి సంబంధించి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, కల్చరల్ సెక్రటరీ, ముగ్గురు సభ్యులు, ఒక మహిళా ప్రతినిధిని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 24, 25 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, ఫిబ్రవరి 27వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. మార్చి 1, 2వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు సాయంత్రం 5 గంటలకు పోటీలో మిగిలిన అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందని చెప్పారు. మార్చి 3వ తేదీ నుంచి 14వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు అభ్యర్థుల ప్రచారం, మార్చి 16వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కాలనీ కమ్యూనిటీహాల్లో పోలింగ్ ఉంటుందని, సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఈ ఎన్నికలలో ప్రతినిధులుగా పోటీ చేస్తున్న వారు ఏదో ఒక పోస్టుకు మాత్రమే నామినేషన్ వేయాల్సి ఉంటుందని, రెండింటికి వేసిన నామినేషన్ తిరస్కరించబడుతుందన్నారు. ప్రతి ఇంటి యజమాని తమ ఫోటో, ఆధార్ కాపీ, సెల్ ఫోన్ నెంబర్ ఎన్నికల కమిటి సభ్యులకు అందజేయాలని, ఇంటి యజమానులలో భర్త లేదా భార్య ఇద్దరలో ఎవరైనా ఒక్కరికే ఓటు హక్కు ఉంటుందని పేర్కొన్నారు. కాలనీలో యజమానికి ఎన్ని ఇండ్లు ఉన్నా ఒక్క ఓటు మాత్రమే వినియోగించుకునేందుకు అర్హులని, కాలనీలో నివసించని ఇంటి యజమానులు, ఖాళీ ప్లాట్లు ఉన్న యజమానులు ఓటు వేయడానికి మాత్రమే అర్హులని, ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హులని తెలిపారు. ఓటు వేయడానికి వచ్చే వారు తమ వెంట ఆధార్ కార్డును తీసుకొని రావాలని వారుసూచించారు. గెలిచిన అభ్యర్థుల పదవీకాలం రెండు సంవత్సరాలు అంటే 2025 నుంచి 2027 వరకు ఉంటుందని వివరించారు.

# విద్యార్థులను క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిద్దిడమే లక్ష్యం

### తిరుపతి జిల్లా విద్యాశాఖధికారి కెవిఎన్ కుమార్




**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** పాఠశాల స్థాయిలో చదువుతున్న విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిద్దిడమే స్కౌట్స్ అండ్ గైడ్స్ లక్ష్యమని జిల్లా విద్యాశాఖధికారి కెవిఎన్ కుమార్ అన్నారు. శ్రీకాళహస్తి సరస్వతి బాయి పురపాలక ఉన్నత పాఠాశాలలో జరుగుతున్న గైడ్ కెప్టెన్ల ట్రైనింగ్ క్యాంపును క్యాంపును అయన సందర్శించారు. అనంతరం స్కౌట్స్ ఉద్యమ వ్యవస్థాపకులు లార్డ్ మౌంట్ బేడన్ పావెల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్బంగా విద్యాశాఖధికారి కెవిఎన్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సంఖ్యలో గైడ్ కెప్టెన్ ట్రైనింగ్ తీసుకోవడం శుభపరిణామని అన్నారు. ట్రైనింగ్ తీసుకున్న ప్రతి గైడ్ కెప్టెన్ పాఠశాల యూనిట్ ప్రారంభించి, విద్యార్థినులకు నైతికత, దేశభక్తి, సేవభావం వంటి ఉన్నత లక్షణాలను అలవరిచేలా కృషి చేసి, ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో లీడర్ ట్రైనర్ శకుంతలమ్మ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం. కుప్పిరెడ్డి, అసిస్టెంట్ ట్రైనర్ ధనలక్ష్మి, ఎంఈఓ భువనేశ్వరి, కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి ఎం. జయరామ, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమీషనర్ ఎన్. కోటేశ్వరరావు, డిఓసీ సతీ సావిత్రి, స్కౌట్ మాస్టర్ హేమకుమార్, యూత్ చైర్మన్ అజారుద్దీన్, ఏఎంఓ శివశంకరయ్య, స్కౌట్ మాస్టర్లు యోగనందం, సుబ్రహ్మణ్యం, మహేంద్ర, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవ ప్రతి ఒక్కరి బాధ్యత

### సెంట్రల్ యూనివర్సిటీ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ విద్యార్థుల నిర్వహణ



**చిలుకానగర్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** సెంట్రల్ యూనివర్సిటీ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ తార్నాక క్యాంపస్ విద్యార్థులతో ప్రొఫెసర్ రాజు నాయక్, రాజ్ కుమార్ ల ఆధ్వర్యంలో చిల్కానగర్ డివిజన్ ఆదర్శనగర్ లో నిర్వహించిన స్వచ్ఛత ఈ సేవ అవగాహన కార్యక్రమంలో చిల్కానగర్ కార్పొరేటర్ బండాల గీత పాల్గొని విద్యార్థులతో కలిసి చీపురు పట్టి చెత్తాచెదాన్ని ఊడ్చారు. ఆదర్శనగర్ లోని పరిసర ప్రాంతాలను జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది, క్యాంపస్ విద్యార్థుల తో కలిసి కార్పొరేటర్ గీత, ఏ ఎమ్ హెచ్ ఓ రంజిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించి మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునే సోషల్ రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలని ఇంటికి వచ్చే చెత్త సేకరణ రిక్షాకి ఇంటిలోని చెత్తని అందజేయాలని పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా చెత్త వేయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ హరిబండి లక్ష్మి ,ప్రొఫెసర్ రాజు నాయక్, రాజ్ కుమార్, వారి విద్యార్థులను వారు చేసే సేవా కార్యక్రమాలను అభినందించారు. అనంతరం ప్రొఫెసర్ రాజు నాయక్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో కలిసి మా యూనివర్సిటీ విద్యార్థులు ఇటువంటి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని చేసే అవకాశాన్ని కల్పించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ చిల్కానగర్ డివిజన్ పేద ప్రజల నివసించే ప్రాంతమని కార్పొరేటర్ తెలిపిన వెంటనే, ఖచ్చితంగా ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ తరపున సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కోసం మా వంతు సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, విబీ నరసింహ, బొల్లం లక్ష్మణ్, శ్యామ్, సంతోష్ ,శానిటేషన్ ఎస్ఎఫ్ఏలు జవాన్లు సిబ్బంది, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### మనువాదుల చెర నుండి...

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

- దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి




**వరంగల్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** ప్రపంచ దేశాలు మెచ్చిన మన భారత రాజ్యాంగాన్ని మనువాధుల చెర నుండి రక్షించుకోవాలని, దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలను అరికట్టాలని, దళితులు, గిజనులు, అది వాసుల హక్కుల కోసం పటిష్ఠంగా తీసుకువచ్చిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పకడ్బందీగా అమలు జరిపి నిందితులపై కఠిన శిక్షలు వేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం దామెర మండల కేంద్రములో దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) మండల స్థాయి కార్యకర్తల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అథిదిగా విచ్చేసిన చుంచు రాజేందర్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన హక్కులు, ఆవకాశాలను బిక్షగా కాకుండా హక్కుగా ప్రభుత్వాలు, అధికారులు అమలు చేసే విధంగా డిబిఎఫ్ కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలన్నారు. దళితులు మంచి దుస్తులు తోడుక్కున్న, తినే తిండి మీదా ఆంక్షలు పెడుతూ, అంబేద్కర్ రింగ్ టోన్ పెట్టుకున్న, పెండ్లిచేసుకోని గుర్రపు బండిపై ఉరేగిన దాడులు చేస్తూ, దళిత విద్యార్థులు బుల్లెట్ బండి నడిపిన చేతులు నరుకుతున్న సమాజంలో ఉన్నందుకు సిగ్గుతో తలదించుకోవాలని, పాలు తాగే పసి పాపనుండి పండు ముసలి వరకు వదలకుండా హత్యాచారాలు జరుగుతున్న చోద్యం చూస్తున్న యాత్రాంగాన్ని చూస్తే చాల దారుణమన్నారు. విద్యకు బడ్జెట్‌లో 15 శాతం నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గృహ జ్యోతిలో 200 యూనిట్లలో భాగంగా దళితులకు జీరో బిల్లు గ్రామాలలో రాని కుటుంబాలు చాల వరకు ఉన్నాయన్నారు. బిల్లులు కట్టాలని విద్యుత్ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వెంటనే అన్ లైన్ ఆప్షన్ లో డాట ఎంట్రి చేసి జీరో బిల్లు వచ్చే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి కూలీలందరికి పనులను కల్పించాలన్నారు. దళితుల భూములను అప్పనంగా కాజేస్తున్న భూ భకాసురులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కర్ణాకర్, జిల్లా కార్యదర్శి మేకల అనిత, సీనియర్ అంబేద్కర్ వాధి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండు విజేందర్, డిబిఎఫ్ నాయకులు బౌతు రాధ, అనిత, మానస, విజయ, సారయ్య, సాంబయ్య, కట్టయ్య, అనిల్, బిక్షపతి, కొమ్మాలు ఎనిమిది గ్రామాల డిబిఎఫ్ కార్యకర్తలకు అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను అందజేశారు.

### డిబిఎఫ్ దామెర మండల కమీటీ ఎన్నిక..

మండల స్థాయి కార్యకర్తల సదస్సులో నూతనంగా మండల కమీటీ ని ఎన్నుకున్నట్లు డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ తెలిపారు. మండల అధ్యక్షులుగా భాగాధి కుమారస్వామి (ముస్త్యాలపల్లి), ప్రధాన కార్యదర్శిగా గోవిందు అనిత (పులుకుర్తి), ఉపాధ్యక్షులు గా గరిగే గౌతమ్, చిలువేరు అనిల్, కార్యదర్శులుగా జన్ను కుమారస్వామి (ఊరుగొండ) జి.విజయలను ఎన్నుకున్నారని కమీటీ సభ్యులుగా శాతరాసి బిక్షపతి, మానస, పుష్పలత, బి.రవి తదితరులను ఎన్నుకున్నారన్నారు.

## బిఆర్ఎస్ నేత గోల్నాక శ్యామ్ మృతి



**నల్లకుంట, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్)** నల్లకుంట డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త కె. శ్యామ్ (59) (గోల్నాక శ్యామ్) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. మాజీ ఎంపీ వి. హనుమంతరావు శిష్యుడైన శ్యామ్ కొన్ని ఏళ్ళు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేశారు. ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీలో చేరిన శ్యామ్ డివిజన్ స్థాయిలో పలు పదవులను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ డివిజన్ కు చెందిన పలువురు వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు, మహిళలకు వితంతు పింఛన్లను ఇప్పించారు. గత కొంతకాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న శ్యామ్ శనివారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య భాగ్య, కూతురు సరళ, కుమారుడు దుర్గాప్రసాద్ సంతానం. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, కోటం అనిల్ కుమార్, రావుల సుధాకర్, బిజెపి నాయకులు కేజె బాబు, ఆనంద్ కుమార్, వర్కాల కృష్ణ, సతీష్ ముదిరాజ్ లు దివంగత శ్యామ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు హర్రస్ పెంట హిందూ స్మశాన వాటికలో శ్యామ్ అంత్యక్రియలను నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రానికి వంట పాత్రలు అందజేత



**బాలాపూర్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ దీనదయాల్ నగర్ మండల ప్రాథమిక పాఠశాల, పాష్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రానికి మధ్యాహ్న భోజనం వంట చేసుకోవడానికి కావలసిన వంట పాత్రలను తన స్వంత ఖర్చులతో అందజేశారు. ఈసందర్భంగా ఉదార స్వభావంతో వంట పాత్రలను సమకూర్చిన మాజీ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ ను అంగన్వాడీ కేంద్రం, మండల పాఠశాల సిబ్బంది శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి టెంపుల్ మాజీ డైరెక్టర్ మేకల యాదగిరి, దీనదయాల్ నగర్ మండల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయురాళ్ళు శశికళ, వింధ్య, పాశ్ కాలని అంగన్వాడి కేంద్రం ఉపాధ్యాయురాలు రూప, ఆయాలు మంజుల, పార్వతి, స్థానిక మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ ఉమా గౌరీ



**మేడ్చల్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం శ్రీరంగవరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి సి. ఉమా గౌరీ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, హాజరు రిజిస్టర్లను పరిశీలించి పిహెచ్‌సి అధికారులతో మాట్లాడారు. కాయకల్ప నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్, అసెస్‌మెంట్‌లో భాగంగా రిజిస్టర్లు, ఔట్ పేషెంట్ రికార్డులు, యాంటెనాటల్ కేర్, ఇమ్యునైజేషన్‌ను సమీక్షించారు. అనంతరం పారిశుద్ధ్య ప్రమాణాలను విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతిభ, సిహెచ్ఓ ఉషారాణి, పిహెచ్ఎన్ విజయలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్లు గీత, బుజ్జి, బి సుదర్శన్‌రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ సత్యనారాయణరెడ్డి, పావని, రేవతి, భానుప్రియ, భాస్కర్ పాల్గొన్నారు.

## టీసీసీ అధ్యక్షుడికి యునెస్కో ఘన సన్మానం



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** 40 సం.లుగా సమాజ సేవలో చేస్తున్న సేవలో ఉన్న డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ను నేటి యువత విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని అంతర్జా అంతర్జాతీయ సంస్థ యునెస్కో క్లబ్స్ ఇన్ సౌత్ ఇండియా రీజినల్ కో-ఆర్డినేటర్ రామనాథం పరమేశ్వరరావు అన్నారు. ఈ మేరకు శనివారం పరమేశ్వర ఆధ్వర్యంలో డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఇటీవల యూనివర్సిటీ ఆఫ్ నాట్ ఎక్సెస్ అమెరికా నుండి అవార్డు పొందిన సందర్భంగా ఆయనను అభినందించారు. గత నాలుగు శతాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణ, శాంతి, మతసామరస్యం, పొగాకు వ్యతిరేకం, ధూమపానం, మాదక ద్రవ్యాలపై జాగృతి వివరాలు, గుండె, క్షయ, కిడ్నీ, క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన ఉచిత శిబిరాలతో పాటు విద్యార్థి యువజన సంక్షేమ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నందుకు సన్మానించామని అన్నారు. డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ప్రస్తుతం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ గా సేవలందిస్తూ, కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులచే ఎన్నో అవార్డులు అందుకున్నారు.

## కీసర జాతరలో చలివేంద్ర ఏర్పాటుకు స్థల పరిశీలన




**కీసర, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్)** కీసర గుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కీసర మండల ఆది జాంబవ అరుంధతి సేవా సమితి ఆధ్వర్యంలో చలి వేంద్రం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యులుగా మాజీ ఎంపీటీసీ మంచాల పెంటయ్య మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు చలివేంద్ర విషయంలో మంచి సేవలు అందియాలని ఆయన అరుంధతి సేవా సమితి సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల బాలయ్య కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్ ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారుద.



మైక్రాన్స్ తో సంబంధం లేకుండా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా బ్యాన్ అయ్యేలా రాజ్యసభలో ప్రస్తావించాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీ హెచ్ రంగయ్య, కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ గిద్దా శ్రీనివాస నాయుడులు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.

– అంబర్‌పేట, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్ ):

## వైభవంగా సిపిఐ నేత పున్నవెళ్లి కుమార్తె ప్రధానం

### ప్రధానం వేడుకకు హాజరైన సిపిఐ నేతలు



**మధిర, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** సిపిఐ నేత పున్నవెళ్లి అప్పారావు సరస్వతిల కనిష్ట కుమార్తె ఉమామహేశ్వరి వివాహ ప్రధానం వేడుక శనివారం వైభవంగా జరిగింది.మున్సిపాలిటీ పరిధి మడుపల్లికి చెందిన సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పున్నవల్లి అప్పారావు సరస్వతిల కుమార్తె ఉమామహేశ్వరికి ఖమ్మం జిల్లా తెల్దారుపల్లి గ్రామానికి చెందిన మాధవరపు ఉదయ్ తో ఆదివారం వరుని స్వగృహంలో వివాహం జరగనుంది.శనివారం మడుపల్లిలో వధువు ఇంటి వద్ద ప్రధానం వేడుక జరిగింది.ఈ వేడుకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనేయులు, తలారి రమేష్,రంగు నాగ కృష్ణ, నాయకర్,జల్లా బ్రహ్మ హాజరై కాబోయే నూతన వధువును ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బంధుమిత్రులు,సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాలయంలో భక్తి గీతం పోస్టర్ ఆవిష్కరణ



**శామీర్‌పేట్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** ఉద్దెమర్రి అక్కన్న మాదన్న దేవాలయం లో పల్లీ ఆర్ట్స్ యుట్యూబ్ భక్తి గీతం పోస్టర్ ను విడుదల చేశారు. శనివారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రిలో అతిపురాతనమైన అక్కన్న మాదన్న లు నిర్మించిన శ్రీ విష్ణు శివాలయంలో మహా శివరాత్రి సందర్భంగా కళారత్న రచించిన భక్తి గీతం పోస్టర్ ను ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దోసకాయల వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలు దైవాన్ని నమ్మినప్పుడే దైవం మనందరిని రక్షిస్తుందని అన్నారు. అంతకు ముందు స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తి గీతం పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లి ఆర్ట్స్ ఎండి, ప్రొడ్యూసర్ సుజాత రెడ్డి, డైరెక్టర్ రాఘవ రెడ్డి, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బొద్దుల వెంకటగిరి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల నర్సింలు, జాహింగిరి, తుమ్మ సత్యనారాయణ, జనార్దన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్రికులకు ఘన సన్మానం



**మద్దూర్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** మండలకేంద్రానికి చెందిన మహమ్మద్ ఇక్బాల్ ఉమ్రా యాత్రకు వెళ్తున్న నేపథ్యంలో అంజయ్య శనివారం ఆయన నివాసం ఆవరణలో పూలమాల వేసి శా లువాతో ఘనంగా సన్మానించారు. ఉమ్మడి మద్దూర్ మండలం నుంచి ముస్లిం సోదరులు ఉమ్రా,హజ్ వెళ్తుంటే వాళ్లకు తమ వంతు సన్మానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.అలాగే మత పెద్దలు జామా మస్జిద్, అల్ జుబేది మస్జీద్, ఇమామ్లకు, కమిటీ సభ్యులకు శాలువాతో ఆయన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఖయ్యాం,ముస,పీర్ అహమద్, హబీబ్, చాంద్ పాషా,హుసేన్,అన్వర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు లయన్స్ క్లబ్ అల్పాహారం



**తిరుపతి, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** శనివారం ఉదయం 7 గంటలకు తిరుపతి ఖాదికాలిని నందు లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస ఆధ్వర్యంలో అనాధలకు, ఏ ఆసరా లేని అంగవైకల్యం గల సుమారు 200 మందికి అల్పాహారం, మినరల్ వాటర్ అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవలో భాగంగా తిరుపతి లోని వివిధ కాలనీలలో గల అనాధలకు, బిక్షగాళ్లకు ఉదయం అల్పాహారం అందజేయడం అన్నడంగా ఉందని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస ఆధ్వర్యంలో రాబోయే రోజులలో విన్నూత్నమైన సేవ కార్యక్రమాలతో పేదవారికీ అండగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, కార్యదర్శి జగన్నాథం, సభ్యులు బాసికర్ల రఘు, శాంతి,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారంటీ పథకాలు అమలుతో పాటు సంక్షేమ పథకాలు కూడా అందచేస్తున్నామని ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా గార్డెన్స్‌లో శనివారం అబ్దుల్లాపూర్మెట్ మండల తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మండల రెవెన్యూ పరిధిలోని 145 మంది కళ్యాణలక్ష్మి ,18 మంది షాధిముభారక్ లబ్ధిదారులకు సంబంధించి మొత్తం 163 మందికి 1,63,18,908/- ఒక కోటి అరవై మూడు లక్షల పద్దెనిమిది వేల తొమ్మిదివందల ఎనిమిది రూపాయల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని త్వరలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామని , పింఛన్లు కూడా ఇస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పులకుప్పగా మారిందన్నారు. దశల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి నాయకులు చామ విజయ శేఖర్ రెడ్డి, పసుల రాజేందర్, కేశెట్టి వెంకటేష్ , దండెం రాజశేఖర్ రెడ్డి పండుగల రాజు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

### నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్



ఇల్లందు, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్): నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్, ఇల్లందు నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా మండల టౌన్ టీం సభ్యులతో మాట్లాడి, మండల ప్రెసిడెంట్ పొడుగు రాంబాబు, టౌన్ ప్రెసిడెంట్ అవునూర్ గణేష్,కు ఈ సంవత్సరం ఐడి కార్డ్స్ అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రెసిడెంట్ రాంబాబు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ అనేది 1992లో ప్యారిస్ దేశంలో 190 దేశాలన్నీ కూడా ఆమోదించాయని. మన భారతదేశంలో కూడా ఆమోదించిందని. 1993లో ఎన్‌హెచ్‌ఆర్‌సి ప్రారంభించారన్నారు. దీనిలో రిటైర్డ్ హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిలు ఉంటారని. సభ్యులుగా జాతీయ ఎస్సి కమిషనర్,జాతీయ ఎస్టీ కమిషనర్,జాతీయ మైనార్టీ కమిషనర్, జాతీయ ఉమెన్ కమిషనర్ నలుగురు సభ్యులతో కలిసి ఉంటారన్నారు. ఇది స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ అని అన్నారు. ప్రతి వ్యక్తి పుట్టుకతోనే భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కలిగి ఉంటారని తెలిపారు. స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం హక్కులతో పాటు వాటిని కాపాడే బాధ్యత అందరిపై ఉంటుందని తెలిపారు. ధనవంతుడు బీదవాడు అనే తారతమ్యం లేకుంటే జీవించే హక్కు ప్రతి మనిషికి కల్పించిందన్నారు. ఎవర్ని బానిసగా చులకనగా చూడరాదని, రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం వాటిల్లినప్పుడు, అప్పుడు ఎన్ హెచ్ ఆర్ సి కి ఫిర్యాదు చేసి మన హక్కులను మనం కాపాడుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ప్రెసిడెంట్ ఖాదర్ బాషా,మహబూబాబాద్ జిల్లా గోలపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా శీలం స్వామి గౌడ్



**వలిగొండ ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన శీలం స్వామి గౌడ్ ని ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ శనివారం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చీమా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు,నిరుద్యోగులకు,విద్యార్థులకు యిచ్చిన హామీలను అమలు చేశారని కాని ఉద్యమకారులకు యిచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయకుండా దాటవేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఉద్యమకారులకు యిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నాపై నమ్మకంతో ఉమ్మడి జిల్లా పదవి అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా బాధ్యతను నెరవేర్చుతానని ఆయన అన్నారు.ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీ,మండల కమిటి ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, జానకి రెడ్డి,మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జనిగే విష్ణువర్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంత యాదిరెడ్డి,దక్షిణ తెలంగాణ కన్వీనర్ దుగ్గాణి శ్యామల, గ్రేటర్ హైదరాబాద్ మైనార్టీ కన్వీనర్ నజరీన్ సుల్తానా, కన్నెకంటి శ్రీనివాసచారి,కదిరేని స్వామి, కొండూరు సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి దొంగతనాలు చేస్తున్న వ్యక్తి అరెస్టు

### నారాయణపేట సిఐ శివ శంకర్



**నారాయణపేట/ దామరగిద్ద, ఫిబ్రవరి 22 (నిఘ న్యూస్):** మండల పరిధిలోని ఉల్లిగుండం గ్రామంలో చంద్రమోల్ల వెంకటప్ప అనే వ్యక్తి ఈ నెల 10వ తేదీన మన్యంకొండ జాతర వెళ్లి, తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న వస్తువులు చిందరవందరుగా పడి ఉన్నాయని అంతేగాక ఇంట్లోని బీరువా తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న మ్యాట్నీలు, ఒక బ్రాస్లెట్, చెవి దిద్దులు మూడు బంగారు వస్తువులు అందాజా ఒక తులం ఉంటాయని, ఒక లక్ష రూపాయలు డబ్బు పోయాయని వెంటనే దామరగిద్ద పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా దామరగిద్ద ఎస్సై రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అర్ధరాత్రి కుక్కలు బాగా మొరుగుతుండగా ఇంటి పక్కల తమ్ముడు వరుసైన చంద్రుల్ల గోవింద్ బయటికి వెళ్లి చూడగా ఎవరో మనుషులు అరుస్తున్న శబ్దాలు రాగా ఒక వ్యక్తి పరిగెత్తుకుంటూ వెళ్లడం జరిగిందని, అయితే అరుస్తున్న వ్యక్తి చింతమల్ల నర్సమ్మ దగ్గరికి వెళ్లి అడగగా ఆమె టాయిలెట్ కోసం బయటకు రాగా గుర్తు తెలియని వ్యక్తి తన ఇంటి తలుపుల దగ్గరకు రావడం చూసానని అది చూసి అరవడంతో అతను పారిపోయాడని తెలిపారు. వెంటనే ఇంటి పక్కల వాళ్ళు మరికొందరు కలిసి వెళ్లి చూడగా ఆ గుర్తుతెలియని వ్యక్తి ఒక బైకు దగ్గరికి పరిగెత్తుకుంటూ వస్తున్నాడని అక్కడ అందర్నీ చూసి బైకు వదిలి ఆ వ్యక్తి పారిపోయాడని పల్సర్ బైక్ ఉంది.ఆ నెంబర్ ఆధారంగా అడ్రెస్ వివరాలు తెలుసుకొని వెళ్లగా శ్రీను అనే వ్యక్తి తన దగ్గర వేరే ఊరికి వెళ్ళొస్తానని నా బైక్ తీసుకొని వెళ్ళాడు బైకు సంబంధించిన వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు నిందితుడి పేరు బైరం కొండ శ్రీను అలియాస్ శ్రీనివాసులు (23) కూలి పని చేస్తుండేవారు. సిలర్ కోటె గ్రామం, సెడం తాలూకా, కలబుర్గి కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి గా గుర్తించి అక్కడ వెళ్లి విచారించి నిందితుని అదుపులోకి తీసుకున్నారు. అతను ఇంతకుముందు కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో రిమాండ్ చేయడం జరిగిందని అతను మళ్లీ దామరగిద్ద లోని ఉల్లి గుండం గ్రామంలో దొంగతనానికి పాల్పడడని, అతడు పాత నేరస్తుడుగా గుర్తించారు. అతని వద్ద నుండి మ్యాట్నీలు, గోల్డ్ చెవి కమ్మలు మొత్తం 5.9 గ్రామాల బంగారాన్ని, 60 వేల రూపాయలు రికవరీ చేసి నిందితుని ఈరోజు రిమాండ్ చేయడం జరిగిందని నారాయణపేట సీఐ శివ శంకర్ తెలిపారు. కేసులో నిందితుని పట్టుకోవడంలో బాగా పనిచేసిన ఎస్ఐ రాజు, క్రైమ్ టీం రాము, ఆంజనేయులు, లింగమూర్తి లను సిఐ అభినందించారు.

# చంద్రబాబును విమర్శించే స్థాయి జగదీష్ రెడ్డికి లేదు

### టిడిపి జిల్లా నాయకులు మల్లాది హనుమంతరావు



**మధిర, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** రాష్ట్రంలో ప్రజల మద్దతు కోల్పోయి ఓటమిపాలైనా బిఆర్ఎస్,ఆ పార్టీ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయిలేదన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మల్లాది హనుమంతరావు.మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి బిఆర్ఎస్ పాలనలో చంద్రబాబు నాయుడిని తెలంగాణలో అడుగు కూడా పెట్టనివ్వలేదు. అలాగే ఒకసారి పెట్టడానికి ప్రయత్నిస్తే రాష్ట్రం నుండి తన్ని తరిమేసామంటూ వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్పందించిన తెలుగుదేశం పార్టీ నేతలు శనివారం మధిర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న హనుమంతరావు మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. జగదీష్ రెడ్డి స్థాయికి మించి చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నాడని ప్రాంతీయవాదం లేవనెత్తి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ఆంధ్రప్రదేశ్లో అధికారంలో ఉండి తెలంగాణలో లక్ష 80 వేల సభ్యత్వం ఉన్న జాతీయ పార్టీని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తి చంద్రబాబు అన్నది బీఆర్ఎస్ నాయకులు గుర్తు పెట్టుకోవాలన్నారు. బిఆర్ఎస్ చంద్రబాబుని విమర్శిస్తే అధికారంలోకి రావచ్చని పగటి కలలు కంటున్నారని తెలంగాణ ప్రజల బి.ఆర్.ఎస్ నమ్మే పరిస్థితి లేదన్నారు. తెలంగాణలో రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక సీట్లు కైవసం చేసుకుంటున్నది ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్,మధిర పట్టణ టిడిపి మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు,మధిర మండల రూరల్ టిడిపి మాజీ అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, పాశం రామనాథం, పోతినేని కోటేశ్వరరావు, చట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. డ్రగ్స్ , మత్తు పానీయాల వాడకంపై కఠిన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖకి పూర్తి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. డ్రగ్స్ బారిన పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని ఒకసారి జీవితం ఆగమైతే తిరిగి రాదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత నాయకులతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించారు

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

### బీజేపీ రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి




**బాలాపూర్, ఫిబ్రవరి 22,(నిఘా న్యూస్):** బీజేపీ బలపరచిన కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు సి అంజి రెడ్డి, టీచర్స్ అభ్యర్థిగా మల్క కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి టీచర్లు, పట్టభద్రులతో కలిసి విజ్ఞప్తి చేసారు. ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తును ప్రభావితం చేసే ఎన్నికలు అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు సతీశగౌడ్, ప్రభాకర్ యాదవ్, పి సుధాకర్, ఆర్ మహేందర్ రెడ్డి, సంబే రవికుమార్, ప్రశాంత్, అనిల్, దత్తు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కోఆర్డినేటర్ గా తిరుపతయ్య



**బాలాపూర్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్ హుడా కాలనీ ఇందిరమ్మ ఇళ్ల కో ఆర్డినేటర్ గా మీర్పేట్ కు చెందిన కామోజీ తిరుపతయ్యను నియమించి, అట్టి నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెనగారి లక్ష్మారెడ్డి ఆయనకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కె ఎల్ ఆర్ మాట్లాడుతూ కామోజీ తిరుపతయ్య పార్టీకి, స్థానికంగా ఉన్న ప్రజలను అనుసంధానం చేస్తూ, ప్రజల సమస్యలను తమ దృష్టికి తెచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాడని గుర్తించి ఈ పదవి అప్పగించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కామోజీ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు తగిన న్యాయం చేస్తానని, అందరినీ సమన్వయ పరుచుకుంటూ వెళ్తానని అన్నారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా కె ఎల్ ఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలిపారు.

## సీఎంఆర్ఐటీ కళాశాలలో ... ఘనంగా వరల్డ్ స్కౌట్స్ డే సంబరాలు




**మేడ్చల్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి పరిధిలోని కండ్ల కోయలో గల సీఎంఆర్ఐటీ కళాశాలలో శనివారం వరల్డ్ స్కౌట్ డేను ఘనంగా నిర్వహించారు. వరల్డ్ స్కౌట్ డే సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా. జంగారెడ్డి స్కౌట్స్ జండాను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు అంకితభావం, సేవాభావంతో పనిచేస్తారని తెలియజేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరి మొదటి లెవెల్ కంప్లీట్ చేసిన విద్యార్థులకు ప్రవేశిక సర్టిఫికేటును అందజేశారు. ప్రిన్సిపాల్ డా. మధుసూదన రావు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటారని అన్నారు. అనంతరం కళాశాల స్కౌట్ విద్యార్థులు కండ్లకోయలోని కృష్ణ సదన్ వృద్ధాశ్రమములలో ఉన్న వృద్ధులతో గడిపి వాళ్ళను ఆటలతో అలరించి వారి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ డిపార్టుమెంట్ల ఎచ్ఓడి లు, డీన్ లు స్కౌట్స్ అండ్ గైడ్స్ కోఆర్డినేటర్ డా. ప్రవీణ్ రెడ్డి, కళాశాల విద్యారులు, స్కౌట్ ట్రైనర్ విష్ణు, వృద్ధాశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏపీ పీజీసెట్ ని రద్దు చేయాలి

## యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి




**తిరుపతి, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యామండలి నిర్వహిస్తున్న పీజీ కామన్ ఎంట్రన్స్ పరీక్ష రద్దు చేసి యూనివర్సిటీలే ప్రవేశ పరీక్షను నిర్వహించేల అవకాశం కల్పించాలని శనివారం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మిట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ఎస్ఐ, ఏఐఎస్ఎఫ్, ఐస, ఎన్ఎస్ యు ఐ, పి డి ఎస్ యు, జిఎన్ఎస్, నల్సా, బీసీ ఎస్ యు, ఓబీసీఎస్య, జేబిఎస్ఎఫ్ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ చైర్మన్ హేమచంద్రరెడ్డి, కార్యదర్శి నజీర్ అహమ్మద్ లు చేసిన దారుణమైన విధానాలు, రాష్ట్రస్థాయి పేజీ పరీక్ష వలన ప్రవేశాలు పూర్తిస్థాయిలో తగ్గిపోయాయని ఆక్రోశించారు. 2021 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్సిటీలలో పూర్తి స్థాయిలో వివిధ విభాగాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహించడం ద్వారా విద్యార్థులకు సంబంధిత నోటిఫికేషన్ గురించి పూర్తి వివరాలు తెలియకపోవడంతో ఎంతోమంది ఉన్నత విద్యకు దూరం కావడం జరిగిందని వాపోయారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నత విద్యలో విద్యార్థుల సంఖ్యను తగ్గించి ఆదాయం చేకూర్చేందుకు చైర్మన్ హేమచంద్ర రెడ్డి కుటిలనీతిని ప్రయోగించి అసంబద్ధంగా, అక్రమంగా, సమయం కాని సమయంలో నోటిఫికేషన్ విడుదల చేస్తూ అడ్మిషన్ లలో కూడా నిర్లక్ష్యం వహించారని వాపోయారు. ఉన్నతవిద్యలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వర్సిటీలలో చదివే ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనార్టీ వెనుకబడిన వర్గాల విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన మిగిలించుకొని ఇతర పథకాలకు డబ్బులు మల్లించారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు గుర్తించి ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో పీజీ ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహించకుండాఆయా సంబంధిత వర్సిటీలకే పీజీ ప్రవేశ పరీక్షలు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత విద్యా శాఖ మంత్రి లోకేష్ ప్రతిపక్షంలో వున్నప్పుడు ఈ కామన్ ఎంట్రన్స్ పరీక్షను రద్దు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట మార్చాడని, యూనివర్సిటీలు స్వయంగా ప్రవేశ పరీక్షలు పెట్టడం వలన విద్యార్థుల చేరిక పెరుగుతుందని, వర్సిటీకి ఆదాయం కూడా వస్తుందని దానితో పాటుగా పీహెచ్డీ పూర్తి చేసుకున్న వారికీ ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలియ చేసారు. సోమవారం నుంచి దశలవారి కార్యక్రమాలకి పిలుపునివ్వడం జరిగింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష రద్దు చేయకపోతే యూనివర్సిటీల బందుకు కూడా పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు,

ఈ కార్యక్రమంలో బండి చలపతి, అక్బర్, చిన్న, మల్లికార్జున, ఆశ, తిరుమలేష్, సుందర్, ఉత్తరాది విజయ్, వినోద్, ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధ ఇంటర్, స్ఫూర్తి డిగ్రీ కళాశాలల వార్షికోత్సవం



**కీసర, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** కీసర శ్రద్ధ ఇంటర్, స్ఫూర్తి డిగ్రీ కళాశాలల వార్షికోత్సవం పురస్కరించుకుని కళశాల చైర్మన్ ఎం.డి మధార్ కీసరలోని పి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో వేడుకను వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా జి ఎస్ ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గుర్రం శ్రీధర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, కీసర గుట్ట ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ఉత్సవ కమిటీ చైర్మన్ రాయిల శ్రావణ్ గుప్త పాల్గొనడం జరిగింది. అతిథులతో కళాశాల యాజమాన్యం జ్యోతి ప్రజ్వలన చేపించి ఘన సత్కారం చేశారు. డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులకు షీల్డులు అందజేసి క్రమశిక్షణతో ఉంటూ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన జీనోమ్ వ్యాలీ పోలీసులు

### బహిరంగంగా మద్యం సేవిస్తున్న మందు బాబుల పట్టివేత



**శామీర్పేట, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీనోమ్ వ్యాలీ పోలీసులు శుక్రవారం రాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా, జీనోమ్ వాలి పోలీసు స్టేషన్ పరిధిలో గల ఓపెన్ వెంచర్ లు, ఫార్మ్ హౌస్ లు, ధాబాలు చెక్ చేయడమైనది, ఇట్టి చెకింగ్ లో ఓపెన్ వెంచర్ లో మద్యము సేవిస్తున్న 14 మందిని పట్టుకొని కేసులు బుక్ చేయడమైనది. ధాబాలు చెక్ చేయగా సిద్దిపేట్ మైన్ రోడ్డు లో గల రాంగీళ ధాబ, రాయల్ ధాబ, క్లాసిక్ ధాబాలలో మద్యము అనుమతించినందుకు మూడు దాబాలు మీద కేసులు బుక్ చేయడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో నిందితులుగా దొరికిన వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## యూట్యూబ్ ఛానల్ ముసుగులో వ్యభిచారం

**విజయవాడ,ఫిబ్రవరి22(నిఘా న్యూస్):** విజయవాడలో యూట్యూబ్ ఛానల్ ముసుగులో స్పా సెంటర్ నిర్వహిస్తున్న బిల్డింగ్పై మాచవరం పోలీసులు దాడి చేశారు. వెటర్నరీ కాలనీ సర్వీస్ రోడ్డులో స్టూడియో 9 ( స్పా) సెంటర్పై సహచర సిబ్బందితో కలిసి మాచవరం సీఐ ప్రకాష్ దాడులు చేశారు. ఏపీ 23 యూట్యూబ్ ఛానల్ న్యూస్ బిల్డింగ్ నందు స్పా సెంటర్ నడుపుతున్నారని సమాచారం అందడంతో పోలీసులు రైడ్ చేశారు. 10 మంది మహిళలు, 13 మంది విటులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన మహిళలంతా ఇతర రాష్ట్రాలకు చెందినవారుగా గుర్తించారు. చలసాని ప్రసన్న భార్గవ్.. యూట్యూబ్ ఛానల్ను అడ్డం పెట్టుకుని స్పా సెంటర్ను నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం భార్గవ్ పరారీలో ఉన్నాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితుడి కోసం గాలిస్తున్నారు.

## అమరావతి నిర్మాణ పనులకు ముమూర్తం ఖరారు

### మార్చి 15నుంచి ప్రారంభం అవుతాయని వెల్లడి

### 30వేల మంది కార్మికులతో శరవేగంగా నిర్మాణ పనులు

**అమరావతి,ఫిబ్రవరి22(నిఘా న్యూస్):** రాజధాని అమరావతి పనుల ప్రారంభానికి ప్రభుత్వం ముహూర్తం నిర్ణయించింది. ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతాయా అని ఎదురుచూస్తున్న వేళ కీలక సమాచారం వచ్చేసింది. మార్చి 15 నుంచి రాజధాని పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించింది.. ఏప్రిల్ మొదటి వారం నుంచి అమరావతిలో 30వేల మంది కార్మికులు పనులు చేస్తారని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో టెండర్లు ఖరారు ఆలస్యం అయ్యింది. టెండర్లు పిలుచుకోవచ్చు కానీ ఖరారు చేయవద్దని ఈసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు దాదాపు 62పనులకు సీఆర్డీఏ, ఏడీసీ టెండర్లను పిలిచింది. సుమారు 40వేల కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. మరో 11 పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రాధాన్య ప్రాజెక్టు తీసుకుంది. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ స్వయంగా అమరావతి ప్రాంతాల్లో పర్యటించి అక్కడ నిలిచిపోయిన పనులను పరిశీలించారు. తరువాత చెన్నై ఐఐటీ, హైదరాబాద్ ఐఐటీలకు చెందిన నిపుణుల బృందం అమరావతి ప్రాంతాన్ని సందర్శించారు. అమరావతిలో సెక్రటేరియేట్, అసెంబ్లీ వంటి ఐకానిక్ భవనాల పటిష్టతపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. ఇక్కడ నిర్మాణాలకు ఎలాంటి డోకా లేదంటూ ఐఐటీ బృందం నివేదిక ఇచ్చింది. లాగే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్, ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు పటిష్టంగా ఉన్నాయని రిపోర్ట్ ఇచ్చారు. దాదాపు 40 వేల కోట్లకు సంబంధించి 62 పనులపై మార్చి 15 నుంచే శ్రీకారం చుట్టనున్నారు. మిగిలిన 11 పనులకు త్వరలో టెడర్లను పూర్తి చేసి రెండున్నరేళ్లలో అమరావతి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే అమరావతిలో పేరుకుపోయిన జంగిల్ క్లియరెన్స్ను పూర్తిస్థాయిలో తొలగించేశారు. దీంతో నిర్మాణాలకు ఎలాంటి ఆటంకం లేకుండా శరవేగంగా పనులు ముందుకు సాగుతాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

## వైభవంగా జగ్గంపేట లయన్స్ క్లబ్ స్వర్ణోత్సవ వేడుకలు




**జగ్గంపేట, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** స్థానిక గోకవరం రోడ్ లోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో జగ్గంపేట లయన్స్ క్లబ్ స్వర్ణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. 1975 ఫిబ్రవరి 22వ తేదీన డాక్టర్ గోలి శ్రీరాములు ప్రారంభించిన లయన్స్ క్లబ్ 50 సంవత్సరాలుగా వివిధ రకాలుగా జగ్గంపేట ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్న సందర్భంలో స్వర్ణోత్సవ వేడుకలు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ ఎం ఎస్ బి గంగాధరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సుభాష్ బాబు హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇవివి ఈశ్వర్ కుమార్, ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు, సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ చిట్టి నీడి శ్రీనివాసరావు హాజరయ్యారు. లయన్స్ క్లబ్ కాన్ఫరెన్స్ కమిటీ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు, జగ్గంపేట లైన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ డాక్టర్ పద్మావతి, ట్రెజరర్ లైన్ సిహెచ్ జగ్గారావు పర్యవేక్షణలో కార్యక్రమాలన్నీ అంగరంగ వైభవంగా జరిగాయి.

ముందుగా 50 సంవత్సరాల లయన్స్ క్లబ్ జండా ఆవిష్కరించిన ముఖ్య అతిథి అనంతరం 50 సంవత్సరాల జగ్గంపేట లయన్స్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించారు. చిన్నపిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో లయన్ వేలూరి సూర్యనారాయణ, మాటూరి మంగతాయారు,మంజూలూరి విశ్వేశ్వరరావు, సెట్ అనిల్ కుమార్, డి ఎస్ ఎస్ వి వర్మ, వి ఎస్ నూకరాజు, బివియన్ రెడ్డి, దాసరి తిరుమలరావు, డివిఎస్ రాజు, విజయ్ కుమార్ రాజు, కోడూరి రంగారావు, గ్రంధి వెంకటేశ్వరరావు, డాక్టర్ బాదం బాలకృష్ణ, తిరుపతి రాజు, డి.రాఘవేంద్రరావు, పివిస్ శర్మ, వి ఉమామహేశ్వరరావు, జగ్గంపేట లైన్స్ క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

### విజ్ఞం పాఠశాలలో...

## పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం



**బెల్లంకొండ, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో గల విజిడం ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆనందం జ్ఞాపకాలు గొప్పతనాన్ని కలగలిపి చిరస్మరణమైన వీడుకోలును నిర్వహించింది. ఈ కార్యక్రమం ఉత్సాహ భరతమైన పాటలు అద్భుతమైన ప్రదర్శనలు హృదయ పూర్వక క్షణాల పరిపూర్ణ సమ్మేళనం ఇది అందరికీ మరుపురాని అనుభవంగా మారింది. 8,9వ. తరగతి విద్యార్థులు ఆకర్షణయమైన ఆటలను నిర్వహించటం ద్వారా వీడ్కోలులో శక్తిని, ఉత్సాహాన్ని నింపడం ద్వారా వేడుకకు ఉత్సాహాన్ని జోడించారు. ఆకర్షణీయమైన నృత్య ప్రదర్శనలతో వేడుక సద్భావన వాతావరణానికి దోహదపడ్డాయి.హృదయ పూర్వక ప్రసంగంలో కరస్పాండెంట్ బి.పాండురంగా రెడ్డి పాఠశాల నుండి బయలుదేరుతున్న విద్యార్థులపై తన ఆశీస్సులను కురిపించారు.వారి భవిష్యత్తును నమ్మకంగా దృఢ సంకల్పంతో స్వీకరించామని వారిని ప్రోత్సహించారు. కేవలం వీడ్కోలు కంటే ఇది ఉమ్మడి జ్ఞాపకాలు లోతైన స్నేహాలు ఆశాజనకమైన ప్రయాణాలన్నారు. విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న సమయంలో వారు సాధించిన విజయాలు ఎదుగుదలపై గర్విస్తూ, వారి భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు 15 మందిలో 7గురు విద్యార్థులు 12 సంవత్సరాలుగా తమ పాఠశాలల్లోనే విద్యను అభ్యసించారనన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం మధ్య ఉన్న అనుబంధానికి ఈ కార్యక్రమం నిదర్శంగా నిలిచింది.వీడ్కోలు కార్యక్రమం కాలం గడుస్తున్న తీరును గుర్తుచేస్తుంది.అలాగే అవుట్ గోయింగ్ విద్యార్థుల జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మండల విద్యాశాఖ అధికారి బి.రాజకుమారి హాజరయ్యారు. విద్యార్థులు పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణత అవ్వాలని ఆకాంక్షించారు.విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి నృత్యం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయనీలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఫిబ్రవరి 25న సిపిఎం సమావేశం

### మద్దెల రాజయ్య సిపిఎం జిల్లా కమిటి సభ్యులు




**వలిగొండ, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఈనెల 25న వలిగొండ మండల కేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరుగు సిపిఎం జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శివర్గ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాజయ్య, స్వామి లు మాట్లాడుతూ 25న జరుగుతున్న జిల్లా విస్తృత సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి జహంగీర్ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారని ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా 300 మంది ముఖ్య నాయకత్వం పాల్గొంటారని తెలిపారు. మండల పరిధిలోనిసిపిఎం శాఖ కార్యదర్శులు, సహాయ కార్యదర్శిలు ప్రజాసంఘాల బాధ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్,కందడి సత్తిరెడ్డి లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఆలపాటిని గెలిపించండి

### మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు



**బెల్లంకొండ, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో శనివారం ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ భారీ మెజార్టీతో గెలిపించాలని మండలం అధ్యక్షులు గుంజ గంగారావు,ఆనంద్ పిలుపునిచ్చారు. గ్రామంలోని పట్టభద్రులను గ్రాద్యుయేట్లును ఓట్లు అభ్యర్థించారు. గ్రామంలో ఓట్ల ఉన్న ప్రతి వ్యక్తిని కలసి మొదటి ప్రాధాన్యత (1) అంకె పై తమ ఓటు వేసి ఆలపాటి ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బీసీల అధ్యక్షులు గుంజ, పార్లమెంట్ బీసీ నెంబర్ ఓర్చు ఆనంద్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఓర్చు రాంబాబు, స్కూల్ చైర్మన్ నరసింహారావు, తమ్మిశెట్టి వెంకటగిరి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు నెలనెలా... 2500 పథకం

### చర్చించేందకు అవకాశం ఇవ్వండి

### సిఎం రేఖాగుప్తాకు మాజీ సిఎం అతిషి లేఖ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(నిఘా న్యూస్):** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు మాజీ ముఖ్యమంత్రి, ఆప్ నేత అతిషి లేఖ రాశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే పథకం గురించి చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఫిబ్రవరి 23న ఆప్ శాసనసభా పక్షాన్ని కలవడానికి సమయం ఇవ్వాలని లేఖలో రేఖా గుప్తాను కోరారు. ఈనెల 20నే ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. సాయంత్రం కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ఆయుష్మాన్ భారత్ పథకంపై నిర్ణయం తీసుకున్నారు. ఇక రేఖా గుప్తా ప్రమాణస్వీకారం రోజునే అతిషి ప్రెస్మీట్ పెట్టి.. తొలి కేబినెట్లోనే మహిళలకు రూ.2,500 పథకంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు కదా? అని నిలదీశారు. ఈ పథకం ఎప్పుడు అమలు చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు. దీనిపై శుక్రవారం రేఖా గుప్తా స్పందిస్తూ.. ఒక్క రోజు కాకముందే అతిషి విమర్శలు చేస్తున్నారంటూ తప్పుపట్టారు. కాంగ్రెస్, ఆప్ పాలించిన రోజులు గుర్తుచేశారు. మీరేం చేశారంటూ రేఖా గుప్తా తిరిగి ప్రశ్నించారు. తాజాగా మరోసారి అతిషి.. మహిళలకు రూ.2,500 పథకం గురించి లేఖ రాశారు. దీనిపై రేఖా గుప్తా ఎలా స్పందిస్తారో చూడాలి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 48, ఆప్ 22 సీట్లు సాధించాయి. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో కాషాయ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుంది. అనూహ్యంగా రేఖా గుప్తాకు ముఖ్యమంత్రి పదవి దక్కింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినా.. ఆర్ఎస్ఎస్తో మంచి సంబంధాలు ఉండడంతో అవకాశం దక్కినట్లుగా వార్తలు వినిపించాయి.

## గంజాయి ముఠా అరెస్ట్

### రెండున్నర లక్షల గంజాయి పట్టివేత

**మదనపల్లె,ఫిబ్రవరి22(నిఘా న్యూస్):** గంజాయి ముఠాను శనివారం రెండవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.2.5 లక్షల విలువ చేసే 20 కిలోల గంజాయిని పట్టుకున్నారు. స్థానిక రెండో పట్టణ పోలీస్ట స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కొండయ్యనాయుడు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు వచ్చిన పక్కా సమాచారం మేరకు క్రైమ్ సీఐ చంద్రశేఖర్, రెండో పట్టణ సీఐ రామచంద్ర, రూరల్ సిఐ సత్యనారాయణ, క్రైమ్ సిబ్బంది తదితరులు గంజాయి సరఫరా రధారులపై డేగ కన్ను వేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మదనపల్లి పట్టణం చంద్రా కాలనీకి చెందిన భాగ్యమ్మ (31), ఆవుల శివమ్మ (24), ఆవుల అనిల్ (27)లు గంజాయి విక్రయిస్తూ పట్టుపడ్డారన్నారు. వీరి వద్ద నుంచి రూ.2.5 లక్షలు విలువ గల 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పలమనేరు, పుంగనూరు, పిటిఎం పోలీస్ స్టేషన్లో భాగ్యమ్మ పై గతంలో మూడు గంజాయి కేసులు కూడా నమోదయ్యాయని డీఎస్పీ తెలిపారు. వైజాగ్ నుంచి గంజాయిని తీసుకొస్తున్నట్లు నిందితులు తెలిపారన్నారు వీరిపై పీడీ యాక్టు నమోదు చేసేందుకు ఎస్పీకి సిఫారసు చెరస్తామని తెలిపారు. మదనపల్లె నియోజకవర్గం లో ఎక్కడైనా గంజాయి విక్రయాల జరుగుతుంటే తమకు సమాచారం అందించాలని, గంజాయిని నియంత్రించేందుకు పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మదనపల్లె పట్టణ, పరిసర ప్రాంతాల్లో కొంతమంది యువత గంజాయికి బానిసలు అయ్యారని అన్నారు. గంజాయి సేవించినట్లు మాకు తెలిస్తే వారిని స్టేషన్ కు తీసుకొచ్చి వాసన పట్టి కూడా వారిపై బైండోవర్ చేసుకుని అవసరమైతే కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.



## ఎవరి మాటా వినని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గోపాలకృష్ణ

**అయిన వారికే పథకాలు, కాని వారికి ఒట్టి చేతులు**

**చంద్రగిరి, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం వల్లివేడు సచివాలయ పరిధిలో పనిచేస్తున్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గోపాలకృష్ణ ఏ స్కీములు వచ్చినా సక్రమమైన పద్ధతులు చాలామందికి తెలియజేయడం లేదు.కానీ వారికి సంబంధించిన, కావాల్సిన వారికి మటుకు ఇంటికి పోయే తెలియజేస్తూ పథకాలు వర్తింప చేసే విధంగా పనిచేస్తున్నారు.కొంతమంది ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదు,చాలా సార్లు ఫోన్ చేసినా ఏదో ఒకసారి ఫోన్ ఎత్తితే ఆడుండా,ఈడ ఉండ అని చెప్తాడు. రైతులకు సంబంధించిన చాలావరకు ఏ స్కీములు కానీ వ్యవసాయం తరపున మాకు ఆయన చెప్పడం లేదు అని గ్రామస్తులు వాపోతున్నారు.ఏఈఓ రమేష్ ఈ సంఘటనపై అడగగా ఆ అధికారి మాట కూడా లెక్కచేయకుండా దురుసుగా ప్రవర్తించాడు.ఈయన ప్రభుత్వ ఉద్యోగ లేక వాళ్ల సంబంధించిన మనిషా అని రైతులకు అర్థం కాలేకపోతున్నది..దీనిపై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.వ్యవసాయ శాఖ తరపున రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం రేపటితో ముగియనున్నది,ప్రభుత్వం ఈనెల 28వ తారీకు వరకు గడువిస్తే ఇతను 23వ తారీకు వరకు హుకుం జారీ చేశాడు.ఇతని పై అధికారులు స్పందించి తగున చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థికి తృటిలో తప్పిన ప్రమాదం




**కరీంనగర్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న యాదగిరి శేఖర్ రావు శనివారం జరిగిన ప్రమాదంలో తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. నిజామాబాద్‌లో, ఎన్నికల ప్రచార కార్యక్రమం ముగించుకుని కరీంనగర్‌కు వెళ్లే మార్గంలో కోరుట్ల వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారుకు ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఆయన కాలుకు తీవ్ర గాయమైంది. అయితే, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. మద్దతుదారులు, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎన్ని సమస్యలు ఎదురైనా ప్రజాసేవపై తనకున్న నిబద్ధతను కొనసాగిస్తానని, మీ అందరి ఆశీస్సులు నా పై బలంగా ఉండడం వలన నాకు ఏమి కాలేదు అని యాదగిరి శేఖర్ రావు తెలిపారు.

## ఎపికి ఇద్దరు ఐపిఎస్ అధికారులు

**అంజనీకుమార్, అభిలాష్ బిస్తల రిలీవ్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్తను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేసింది. ఏపీలో చేరేందుకు వీలుగా వెంటనే రిలీవ్ చేస్తున్నట్లు సీఎస్ శాంతికుమారి జీవోలో పేర్కొన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి రిలీవ్‌పై ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం లేఖ రాసింది. కరీంనగర్‌లో ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నందున అభిషేక్ మహంతి విషయంలో నిర్ణయం తీసుకోవాలని ఈసీని కోరుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి లేఖ రాశారు. రహదారి భద్రత అథారిటీ ఛైర్మన్ అంజనీకుమార్(1990), తెలంగాణ పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్(1994), కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి(2011)లు ఏపీకి వెళ్లాలని కేంద్ర హోంశాఖ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. 2014లో ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్(డీవోపీటీ) రెండు రాష్ట్రాలకు అఖిల భారత సర్వీసు అధికారులను కేటాయించింది. దీనిపై కొందరు అధికారులు క్యాట్‌ను ఆశ్రయించడం. తర్వాత డీవోపీటీ హైకోర్టులో పిటిషన్ వేయడం వంటి పరిణామాలు జరిగాయి. చివరకు 2024లో నియమించిన ఖండేకర్ కమిటీ సిఫార్సుల మేరకు ఇప్పుడు ముగ్గురు ఐపీఎస్‌లను ఏపీలో రిపోర్ట్ చేయాలని హోంశాఖ ఆదేశించింది.

# ఉద్యోగ భద్రత లేని ప్రైవేటు టీచర్లు

- టీచర్లు, లెక్చరర్ల సమస్యలపై గళమెత్తుతా
- ప్రతి టీచర్‌కు కనీస వేతనం అందేలా కృషి
- బీమా, హెల్త్ కార్డుల కోసం పోరాడుతా
- ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్సీగా గెలిపించండి
- బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** ఒక్క అవకాశం ఇచ్చి, ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రైవేటు స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులు, కాలేజీల్లో పనిచేసే లెక్చరర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య తెలిపారు. ప్రైవేటు టీచర్లు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనం అందాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన పలువురు ప్రైవేటు స్కూళ్ల టీచర్లు, లెక్చరర్లతో సమావేశమై మాట్లాడారు. “ప్రైవేటు పాఠశాలలో పనిచేసే వారికి జీవిత బీమా, హెల్త్ కార్డుల సౌకర్యం లేదు. ఎప్పుడైనా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యా వ్యవస్థలో భాగంగా ఉన్న ప్రైవేటు టీచర్ల సంక్షేమానికి కృషి చేయాలని ఆయన గుర్తు చేశారు. మహిళా ఉద్యోగస్థులకు 180 రోజుల జీతంతో కూడిన ప్రసూతి సెలవుల మంజూరు చేయాలని ఆయన డిమాండ్? చేశారు. రైతులు, కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నట్లుగానే తమకు కూడా బీమా సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కనీస వేతనాలు అందేలా చూడాలని ప్రైవేట్ స్కూల్ టీచర్లు, కాలేజీల లెక్చరర్లు ఎంతో కాలంగా కోరుతున్నారని, ప్రభుత్వాలు వారి మొరను ఆలకించడం లేదన్నారు. తనకు ఓటు వేసి ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే ప్రైవేటు టీచర్లు, లెక్చరర్ల సమస్యలపై మండలిలో పోరాటం చేస్తానని మల్క కొమరయ్య హామీ ఇచ్చారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న 60 శాతం మంది టీచర్లు, లెక్చరర్లు, ఉద్యోగ భద్రత, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలకు నోచుకోకుండా బతుకు బండిని నెట్టుకొస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు టీచర్ల గోడు వినడం లేదని ఆయన మండిపడ్డారు. ప్రైవేటు కాలేజీలకు సంబంధించిన ఫీజురియింబర్స్‌మెంట్, ట్యూషన్ ఫీజులు చెల్లించడంలో కూడా ప్రభుత్వం జాప్యం చేస్తోందని మండిపడ్డారు.

# సాహిత్య రచనలే జన చైతన్యానికి ప్రేరణ

**శ్రీపాద “అంతరంగం” పుస్తకావిష్కరణలో మంత్రి కందుల దుర్గేష్**



జగ్గంపేట, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్): విషయ పరిజ్ఞానంతో సాహిత్య పరంగా సాగే రచనలు ఉత్తమ సమాజ నిర్మాణానికి ప్రేరణగా నిలుస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రచయిత శ్రీపాద శ్రీనివాస్ స్వీయ అనుభవాలతో రూపొందించిన అంతరంగం సంకలనాన్ని శనివారం ప్రకాశం నగర్ బుక్ బ్యాంకు హాలులో ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ లు ఆవిష్కరించారు. మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శ్రీపాద శ్రీనివాస్ సీఎల్పీ ఉద్యోగిగా నాడు తనకు శాసన మండలిలో ఎంతో విషయ పరిజ్ఞానంతో విషయాలు అందించారని గుర్తు చేశారు. నాడు ఉండవల్లి అరుణ్ కుమార్ సాంగత్యం ద్వారా శ్రీపాద శ్రీనివాస్ అనే ఆణిముత్యం దొరికారని మంత్రి ఈసందర్భంగా గుర్తు చేశారు. రచయితగా నాల్గవ పుస్తకంగా వెలువరించిన “అంతరంగం “కవితాత్మకమైన విషయాలతో ఉందని ప్రశంసించారు. మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీపాద శ్రీనివాస్ బ్రహ్మాండంగా రచనలు చేస్తారని చెప్పారు.

సభలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ సీహెచ్ వంశీ కృష్ణ, మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, మాజీ రౌతు సూర్యప్రకాశరావు, పంతం కొండలరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర రెడ్డి, శ్రీపాద శ్రీనివాస్ మిత్రులు, ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బుడ్డిగ రవి కొండలరావు, వక్కలంక నాగేంద్ర, అత్తిలి జగన్నాథం మాట్లాడారు. ప్రముఖ న్యాయవాది చింతపెంట ప్రభాకర్ పుస్తక సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా రచయిత శ్రీపాద శ్రీనివాస్ ను మంత్రి కందుల దుర్గేష్, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ దుశ్శాలువతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో రామినీడి మురళి, షేక్ అసదుల్లా అహ్మద్,ప్రసాదుల హరినాథ్, బెజవాడ రంగా రావు, క్రొవ్విడి సర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు సమస్యలపై కోదండరాంతో నేతల చర్చలు

**ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ,తుడుం దెబ్బ అధ్యక్షులు అలెం కోటి, ఎన్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలువాయి హాజరు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ ప్రో.కోదండరాంను వారి స్వగృహంలో ఆదివాసి సమస్యలు,డిమాండ్లపై ఆదివాసి ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి, ఎన్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలువాయి ఉషాకిరణ్ తదితరులు కలసి వివరించారు. జీవో.నం.3 ను సుప్రీంకోర్టు కొట్టేయడం వల్ల గత 5 ఏండ్ల నుండి ఏజెన్సీలో ఆదివాసిలు అనేక ఉద్యోగాలు కోల్పోయారని తెలిపారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 100 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్సు ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. పెండింగులో ఉన్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని,వివాదంలో ఉన్న ఏజెన్సీ మణుగూరు,పాల్వంచ, మంద మర్రి గ్రామాలకు గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు,ఇసుక పాలసీలో పూర్తిగా పీసా చట్టం ప్రకారం ఆదివాసీలకే కల్పించాలన్నారు. మణుగూరు-బీటిపిస్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు, అలానే ఐటీడీఏ లకు పాలక మండలి సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు.నల్లమల అటవీ ప్రాంతం చెంచు పెంటి,గూడేల అబివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని వారి దృష్టికి తీసుకెళ్లారు.ప్రో.కోదండరాం పేర్కొంటూ మార్చి మొదటి వారంలో రాష్ట్రంలోని అన్ని ఆదివాసి సంఘాల ప్రతినిధులతో సెమినార్లు చర్చలు జరిపి గవర్నర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య

- నమోదు కోసం ఈనెల 25వ తేదీ తుది గడువు
- జగ్గంపేట గ్రామ వ్యవసాయ సహాయకురాలు పి. తన్మయి



**జగ్గంపేట, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని జగ్గంపేట గ్రామ వ్యవసాయ సహాయకురాలు పి.తన్మయి జగ్గంపేట వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆమె తెలియజేశారు. జగ్గంపేట మండల వ్యవసాయ అధికారి శ్రీరామ్ ఆధ్వర్యంలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తన్మయి మాట్లాడుతూ ఇప్పటివరకు జగ్గంపేట రైతు సేవ కేంద్రంలో 300 మంది రైతులు రైతు విశిష్ట గుర్తింపు నమోదు చేసుకున్నారని, ఇంకా 600 మంది రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని కోరారు. లేదంటే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలు నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. జగ్గంపేట గ్రామంలో ఉన్న ప్రతి రైతు సచివాలయం 2 పక్కనే ఉన్న రైతు సేవా కేంద్రం వద్దకు వచ్చి పొలం పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ లింక్ ఫోన్ నెంబర్ తీసుకురావాలని ఈ రిజిస్ట్రేషన్ ద్వారా పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ ఆధునికరణ యంత్రాలు,(ఏపీఎంఐపి) డ్రిప్పు, స్ప%శీ%కర్లు వంటి యంత్రాలు రాయితీ ద్వారా అందిస్తామన్నారు, రైతులందరూ తప్పనిసరిగా ఈ అవకాశాన్ని చేసుకోవాలని నమోదు కోసం ఈనెల 25వ ఆఖరి తేదీ అని తెలియజేశారు.

## చెల్లని సీఎంఆర్‌ఎఫ్ చెక్కు

**ఎమ్మెల్యే అందజేసిన చెక్కు.. డబ్బులు రాక లబ్ధిదారు ఆందోళన**



**చొప్పదండి, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్)ద:** చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే చేతుల మీదుగా తీసుకున్న సీఎంఆర్‌ఎఫ్ చెక్కు బ్యాంకులో డిపాజిట్ చేస్తే ఈ పేరున ఇంతకుముందే మరొకరు నగదు తీసుకున్నారని సిబ్బంది చెప్పడంతో కంగుతిన్న లబ్ధిదారు కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకపల్లికి చెందిన పిట్టల లలిత రెండేళ్ల క్రితం కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకొని సీఎంఆర్‌ఎఫ్ పరిహారం కోసం దరఖాస్తు చేసుకుంది. గతేడాది చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా రూ.12 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందుకుంది. బ్యాంకులో డిపాజిట్ చేయగా ఈ పేరు మీద ఇంతకముందే వేరే వాళ్ళు నగదు తీసుకున్నారని చెప్పడంతో తిరిగి ఆ చెక్కును హైదారాబాద్‌కు పంపించారు. అయితే అధికారులు మళ్ళీ తిరిగి అదే చెక్కును పంపించడంతో బ్యాంకు సిబ్బందికి చూపించిన లబ్ధిదారు భర్త. అయితే చెక్కు నెంబర్ మారలేదని నెంబర్ మారితేనే డబ్బులు వస్తాయని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో నిరాశగా వెనుదిరిగాడు. ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు వెంటనే సీఎంఆర్‌ఎఫ్ పరిహారం ఇప్పించాలని కోరుతున్న బాధిత దంపతులు.

## పిగ్లీపూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో వెండి వస్తువుల చోరి



**అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 22 (నిఘా న్యూస్):** శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో వెండి వస్తువులు చోరీ అయిన ఘటన శనివారం అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధి పిగ్లీపూర్ గ్రామంలో వెలసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ పూజారి శ్రీ రంగం శ్రీనివాస్ ప్రతి మంగళవారం మరియు శనివారం ఆలయంలో పూజలు చేస్తుంటారు. ఈ నెల 18న మంగళవారం ఉదయం పూజలు ముగించుకొని ఆలయానికి తాళం వేసి అతను ఇంటికి వెళ్ళి తిరిగి 22న శనివారం ఉదయం 7.30 గంటలకు ఆలయానికి వచ్చి చూడగా ఆలయం గర్భ గుడి తాళం విరగ్గొట్టి, తలుపులు దగ్గరగా మూసి ఉండటం చూసి వెంటనే లోపలికి వెళ్ళి చూడగా లోపల స్వామి వారి వెండి వస్తువులు కనిపించలేదు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసి ఉంటారని ఆలయ పూజారి ఇచ్చిన పిర్యాది మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజి రెడ్డి తెలిపారు.

# న్యాయవ్యవస్థలో... ఏఐతో విప్లవాత్మక మార్పులు

**ఐఎఎల్ శిక్షణా తరగతుల్లో వక్తలు**








**ఖమ్మం, ఫిబ్రవరి 22(నిఘా న్యూస్):** ప్రపంచంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) (ఏఐ)తో న్యాయ వ్యవస్థలో చారిత్రిక విప్లవం రానుందని హైకోర్టు న్యాయవాది బిక్కా భగత్ సేన్ , సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్ రెడ్డి తెలిపారు.ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక డిపిఆర్సిలో న్యాయవాదులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులను జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కె.ఉమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ, న్యాయవాదులు నిత్యం అధ్యయనం చేస్తూ వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. న్యాయవాదులు నిత్యం విద్యార్థులేనన్న వాస్తవాన్ని గుర్తెరగాలని ఆమె తెలిపారు.బిక్క భగత్సేన్ కృత్రిమ మేధస్సుపై మాట్లాడుతూ ప్రస్తుతమున్న సాంకేతిక పరిజ్ఞానంతో న్యాయవాదులు పోటీపడాలంటే కృత్రిమ మేధస్సు చాలా అవసరం అన్నారు. జూనియర్ న్యాయవాదులకు న్యాయ వ్యవస్థలోని ప్రాథమిక దశ నుంచి తుది దశ వరకు కృత్రిమ మేధస్సు వివిధ కేసులలో వాదనలకు ఉపయోగపడుతుందన్నారు. సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు చట్టాలలో భారతీయ సాక్ష అధినియం (బిఎన్ఏ) అతి ముఖ్యమైందన్నారు. కొత్తగా వచ్చిన ఇన్ఫార్మేషన్ టెక్నాలజీకి అనుగుణంగా ఈ చట్టాలలో మార్పులు చేశారని ఇప్పుడు నేరస్తులు తప్పించుకోవడానికి అవకాశం లేదన్నారు.గతంలో ఉన్న ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1972 స్థానంలో బిఎన్ఏను తీసుకు వచ్చారని ఇప్పుడు సమాజంలో మార్పులకు అనుగుణంగా చట్టంలో మార్పులు చేయడం జరిగిందన్నారు. పాత చట్టంలోని లోసుగులను నేరస్తులు అనుకూలంగా మార్చుకుని బయట పడేవారని ప్రస్తుత చట్టంలో అటువంటి అవకాశం లేదని విద్యాసాగర్రెడ్డి తెలిపారు. క్రాస్ ఎగ్జామినేషన్ అనేది ఒక రోజులో వచ్చే విద్య కాదని అనునిత్యం సాధన చేయడం వల్ల వృద్ధి చెందుతుందన్నారు. సాధన లేకుండా న్యాయవాద వృత్తిలో కొనసాగం కష్టమవుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వెంపటి అపర్ణ, ఎస్సి, ఎస్టి కోర్టు న్యాయమూర్తి దేవినేని రాంప్రసాదరావు,ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి అర్చనాకుమారి, మహిళా కోర్టు న్యాయమూర్తి వాసుకుల శీనయ్య, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కల్పన, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బెక్కం రజని, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్, ఐఏఎల్ సీనియర్ నాయకులు పోట్ల మాధవరావు, పెమ్మసాని పట్టాభి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె లతీఫ్, ఓరుగంటి శేషగిరి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుంకర సత్యనారాయణ, బాగం మాధవరావు, ఐఏఎల్ నాయకులు నవీన్, తెల్లపోలు వెంకట్రావు, ఇమావలి, ఉమామహేశ్వరరావు, జివి లక్ష్మి నారాయణ, కె. శరత్బాబు, పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com